# పాలేరుకు తీపి కబురు...!

- మంత్రి పొంగులేటి చొరవతో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల రూపాయల నిధుల విడుదల
- జీవో విడుదల చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం
- మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంపై పాలేరు ప్రజల హర్షం



పాలేరు సూర్య(మేజర్ న్యూస్) : పాలేరు ప్రజలకు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరో తీపి కబురును అందించారు. ఆయన చొరవతో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో జే ఎన్ టీ యూ నూతన భవన నిర్మాణానికి రూ. 108 కోట్ల 60 లక్షల రూపాయల నిధుల విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం మూడు రోజుల రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు.


నేటి దినపత్రిక సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com






బుధవారం 4, డిసెంబర్ 2024 8 పేజీలు




ప్రజా పాలన విజయోత్సవాల్లో పాల్గొన్న

# మంత్రి పొంగులేటి

- మండలంలో మంత్రి శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పర్యటన
- శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి,ఎమ్మెల్యే


2లో


జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఏడాది విజయోత్సవ సంబరాల్లో భాగంగా రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం జూలూరుపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రజాపాలన విజయోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మండల పర్యటనలో మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాచిన్నపేట నుంచి తవిసిగుట్ట తండాకు వెళ్లే రహదారికి రూ 1కోటి తో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

# ఆర్టీసీ ఉద్యోగులందరూ ఒకే కుటుంబ సభ్యులు



- ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్
- ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకే వనభోజనాల కార్యక్రమం
- ఎండి సజ్జనార్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ సిబ్బంది

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబానికి చెందిన వారని, వారందరి ఐక్యత కోసమే కార్తీకమాస వనభోజన మహోత్సవాలను డిసెంబర్ 3, 4 తేదీలలో రెండు రోజుల పాటు ఏర్పాటు చేయడం జరిగిందని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం డిపో ఆవరణంలో డిపో మేనేజర్ దినేష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేసే వారు రాత్రి, పగలు, ఎండ, వాన, చలి భేదం లేకుండా అహర్నిశలు పనిచేస్తు అత్యవసర సేవలు అందిస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబ సభ్యులందరను కార్తీకమాస వనభోజన మహోత్సవాల పేరుతో ఒకచోటకు చేర్చి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసి, ఒకే దగ్గర కూర్చొని సంతోషంగా మాట్లాడుకుంటూ.. ఆతిథ్యం ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు.


2లో





6లో


# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి
- లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి




# రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

## టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - రెండు రోజుల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సీఎం కప్,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక తదితర విషయాల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో రాష్ట్రస్థాయిలో వెనుకబడి ఉన్నామని అసహనం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజుల్లో 100% కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.


2లో




# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం

- వరి వేస్తే వరి ఉరి అన్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ
- నా గెలుపుకి తుళ్లూరి కృషి మరువలేనిది
- స్థానిక సంస్థ ఎన్నికల్లో మనదే పై చేయి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


2లో

# ప్రజా పాలన విజయోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి



అనంతరం రూ 10 లక్షల తొ నిర్మాణం చేయనున్న జూలూరుపాడు పొలిమేర రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని అనంతారం నుండి నల్లబండ బోడు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం రూ 2 కోట్ల 52 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.ప్రజా పాలన విజయోత్సవాల ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సరిగ్గా నేటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశామని, మరెన్నో కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. మిగులు సంపదతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు ఉండి వారు అధికారం కోల్పోయే నాటికి 7 లక్షల 19 వేల కోట్ల అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉంచారన్నది ముమ్మాటికీ నిజమని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నెల రూ 6500 కోట్లు అసలు వడ్డీలను చెల్లిస్తూ,అభివృద్ధిని,సంక్షేమాన్ని రెండు కళ్లల చూస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ఎన్ని ఎదురైనా అధిగమిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు. మహబూబ్ నగర్ వేదికగా జరిగిన రైతు పండుగ సంబరాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ రూ 21 వేల కోట్లను మాఫీ చేయడం జరిగిందన్నారు. వరి వేస్తే ఊరేనన్న కెసిఆర్ ఆలోచనలకు భిన్నంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వరి సన్న రకాలకు క్వింటాకు రూ 2320 లు, బోనస్ రూ 500లు అందిస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పండించిన పంటకు మిగులుగా తెలంగాణ రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన భారీ నీటి ప్రాజెక్టులు కూలిపోయినా వాటితో సంబంధం లేకుండా రైతులు అధిక దిగుబడిని సాధించారన్నారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ప్రభుత్వానికి విక్రయించిన మూడు రోజుల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రైతు భరోసాలు అమలు చేస్తామన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ అధికారం చేపట్టిన అతి కొద్ది రోజుల వ్యవధిలోనే 53 వేల ఉద్యోగాలను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా రూ 22 కోట్లు, ఎస్ టి ఎఫ్ ద్వారా రూ 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి నిధులను సమకూరుస్తున్నామని తెలిపారు. ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో మీదుగా ఎన్నేళ్ల నుంచో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని, 6వ తేదీ నుండి అధికారులు అర్హులైన పేదలకు ఇళ్ళను పార్టీలకతీతంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 ఇళ్ళను మొదటి విడతగా నిర్మించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైందని, రానున్న నాలుగేళ్లలో మరిన్ని ఇళ్ల నిర్మాణాలు చేపడతామని, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని, రానున్న నాలుగేళ్లలో అంతకంటే ఎక్కువగా ఇళ్ళను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5వ తేదీన యాప్ ను ప్రారంభిస్తారని,తదుపరి లబ్ధిదారులు సంతోషంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టవచ్చునన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో మారుమూల గ్రామాలకు రోడ్లు, నూతన పాఠశాలలు నిర్మించామనే విధంగా, యువతకు ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందనే విధంగా పాలన కొనసాగుతుందన్నారు.ప్రజా సంక్షేమం అభివృద్ధిని చూసే మరోసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలా వద్దా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. అవాస్తవాలు మాట్లాడే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రజలే కర్రు కాల్చి వాత పెట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి పడమట నర్సాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. వంట



ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాఠశాలల మధ్యాహ్న భోజనం పై అలసత్వం వహించిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం అలుపన్నదే లేకుండా నిరంతరం శ్రమిస్తోందన్నారు. గత పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పెద్దలు ఫామ్ హౌస్ లో సేద తీరుతున్నారని, వారిని గెలిపించిన ప్రజలకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాల్లో నష్టపోతామని తెలిసికూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, సంపన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మిగిల్చారన్నారు. వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వాటిలో భాగంగా మారుమూల గిరిజన గ్రామమైన నల్లబండబోడు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్వహించడం జరిగిందని, దీంతో వారికి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. రానున్న నాలుగేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, అందుకు ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, తహసీల్దార్ స్వాతి బిందు, ఇంచార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి, ఏడి రవికుమార్, ఏఈ సతీష్, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, ఎంపీ ఓ తులసీరామ్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, ఓ బి సి సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,రామిశెట్టి రాంబాబు, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, పాపిన్ని జనార్ధన్, మాజీ ఎంపీపీ సోనీ, మాజీ ఎంపీటీసీ స్వాతి, కొదుమూరి కోటేశ్వరరావు, ధారావత్ రాంబాబు, లేళ్ల గోపాల్ రెడ్డి, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, జగన్, రామకృష్ణ నాయుడు, నవీన్ రాథోడ్, లకావత్ లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరుకు తీపి కబురు...!

మొదటి పేజీ తరువాయి

పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి గెలిచి మంత్రి అయ్యి ఏడాది తిరగక ముందే ఈ జీవో వెలువడటం విశేషం. తొలి ఏడాదిలోనే నియోజకవర్గానికి కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తూ రావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో అన్ని నియోజకవర్గాల్లో కెల్లా పాలేరు నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలుపుతూ వస్తున్నారు. ఇదే తరుణంలో గత ప్రభుత్వంలో ఏళ్లుగా కలగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థుల కలను సాకారం చేస్తూ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల పాలేరు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులందరూ ఒకే కుటుంబ సభ్యులు

మొదటి పేజీ తరువాయి



ఆర్టీసీ కార్మికుల ఐక్యతను పెంచేందుకు వనభోజనాల కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించిన సందర్భంగా గెలిచిన వారికి ఆర్ఎం చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా సంస్థలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిన వారికి కూడా బహుమతులను అందజేశారు. వనభోజన కార్యక్రమంలో కొమ్ము వినోదరావు "నీ సుఖమే నే కోరుకున్నా.." అని పాడిన పాట ఉద్యోగులను ఎంతో ఉత్సాహపరిచింది. ఆర్టీసీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులతో వనభోజన కార్యక్రమాల ఏర్పాటుకు అవకాశం ఇచ్చిన ఎండి సజ్జనార్ కు ఆర్టీసీ ఉద్యోగ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ భవాని ప్రసాద్, డిపో మేనేజర్ దినేష్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, పర్సనల్ ఆఫీసర్ జీఎస్ నారాయణ, అసిస్టెంట్ మేనేజర్ రామయ్య, డాక్టర్ సాయి సుష్మ, తెలంగాణ మజ్దూర్ యూనియన్ కార్యదర్శి మేరుగు రవీంద్రనాథ్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఎండి రంజాన్, సుధాకర్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, కానిస్టేబుల్ ఉష, కంట్రోలర్ మాధవరావు, ఆర్టీసీ సిబ్బంది కొమ్ము వినోదరావు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

దానికి గాను డే అండ్ నైట్ షిఫ్ట్ ల లో డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని, అందరూ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు నిరంతరంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఎంపిక ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాలని, అర్హులైన నిరుపేదల నుండి దరఖాస్తులను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు దరఖాస్తుదారుల ఫోటో, ప్రస్తుతం నివాసముంటున్న గృహం ఫోటో జతపరచాలన్నారు. డిసెంబర్ 4 వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు. క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులు దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 5న తాసిల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. డిసెంబర్ 6న లబ్ధిదారుల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి నివేదికలు సమర్పించాలన్నారు. డిసెంబర్ 7వ తేదీన లబ్ధిదారుల తుది జాబితాను తాసిల్దార్లు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ 36 క్రీడలలో సీఎం కప్ నిర్వహించడానికి షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో అథ్లెటిక్, ఫుట్బాల్, వాలీబాల్, కోకో, కబడ్డీ క్రీడలు నిర్వహించేందుకుగాను తగిన ప్రణాళికలుసిద్ధం చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడాకారులకు, ఈ సీఎంకు పోటీల నిర్వహణపై విస్తృత స్థాయిలో ప్రచారం, అవగాహన కల్పించాలని ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ప్రభుత్వం సీఎం కప్ క్రీడలలో పాల్గొనేందుకు గాను క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్ లు, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యంగా దినోత్సవం






**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) సంయుక్తంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని టీవీపీఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు మెండు రాజమల్లు, దేవేందర్‌లు పాల్గొని దివ్యాంగులకు చట్టంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి పథకం రిజర్వేషన్ ప్రకారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో మాట్లాడి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ సంఘం 2014 స్థాపించిన నాటి నుంచి 2024 వరకు ఈ పదేళ్ళ కాలంలో దివ్యాంగులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించిందని, దివ్యాంగుల జీవితాల మెరుగుదలకై కృషి చేసిందని, ఈ యొక్క కృషిలో తమకు చేదోడు వాదోడుగా నిలిచిన దివ్యాంగులకు, సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం త్వరగా పింఛన్లు పెంచేలా, డబల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇచ్చేలా, అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేలా, 2016 దివ్యాంగ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. అనంతరం కేకు కట్ చేసి అతిథులు దివ్యాంగులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రగతి మైదానంలో టీవీపీఎస్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టివిపిఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, కాటి నాగేశ్వరరావు, ఖాదర్‌బాబా, ఎస్.కె.కాసిం, శైలజ, చాంద్‌పాషా, రమణయ్య, నయీమ్ రమేష్, గోపి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వ్యతిరేక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)** – ఈ నెల 9న అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి వ్యతిరేక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. రమేష్,ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయ హుండీ లెక్కింపు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి డిసెంబర్ మూడో తేదీ వరకు ఆలయ హుండీ ఆదాయం రూ 3 లక్షల 15 వేల 373 లు వచ్చిందని తెలిపారు. హుండీ లెక్కింపులో శ్రీ బాలాజీ ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ వనమా గాంధీ, భక్తులు దోసపాటి రాంబాబు, బత్తుల వెంకట్రావు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)**– ప్రజా విజయోత్సవ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యేగా ఏడాది కాలంలో మండలంలో సుమారు రూ. 6. 80కోట్లతో వేసిన సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్‌లను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. అదే విధంగా పలువురు లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, కల్యాణలక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కోరారు.

## గెజిటెడ్ ఉద్యోగం సాధించిన యువతీ



### సన్మానించిన గ్రామస్తులు

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**– మండలం, ఉల్వనూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బర్ల లక్ష్మణరావు– సరోజ దంపతుల కుమార్తె బర్ల వసుంధర తెలంగాణ ప్రభుత్వం టిజి పిఎస్ సి ద్వారా నిర్వహించిన ఏఈఈ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగం పొందింది. ప్రస్తుతం భద్రాచలంలో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తోంది. ఈ విషయం గుర్తించిన గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు బర్ల వసుంధరను అభినందించి ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ చిన్నప్పటినుండి క్రమశిక్షణతో చదువుకొని కష్టపడి ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమని చెప్పారు. అలాగే యువకులు కష్టపడి చదువుకుంటే సాధించలేని ఏమీ లేదని చెప్పారు. పేదరికంలో కూడా కష్టపడి చదివించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రవి రమేష్ వెంకట్రావు రోజా సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమం





### గుడ్డ కాల్చి మీద వేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

### వరి వేస్తే వరి ఉరి అన్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ

### నా గెలుపుకి తుళ్లూరి కృషి మరువలేనిది

### స్థానిక సంస్థ ఎన్నికల్లో మనదే పై చేయి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**– కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఏడాది పూర్తికా వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్‌కేటి ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ డైరీ అభివృద్ధి చైర్మన్ అమిత్ రెడ్డి హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రజలు టిఆర్ఎస్ అరాచక పరిపాలనకు స్వస్తి చెప్పి ప్రజా సంక్షేమం మెరుగైన పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కంకణ బద్ధులై రాష్ట్రంలో అందరి సహకారంతో కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు.

### వరి వేస్తే ఉరి అన్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడ?

కుక్క కాటుకు చెప్పు దెబ్బ, దీటుగా ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.దేశానికి రైతు ఎన్నెముక అన్నటువంటి పదాన్ని పక్కనబెట్టి టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకే ఆంక్షలు విధించి వరివేస్తే ఉరివేసినట్లే అని సాక్షాత్ ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నదాత రైతన్నలకు కన్నీరే మిగిల్చాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంలోపే రైతులకు రూ 2లక్షల రుణమాఫీ, రూ 500లు బోనస్ ప్రకటించడం దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాన్ని ఎవరూ పెట్టలేదన్నారు.అభివృద్ధి కోసం వెనకాడేది లేదన్నారు. నియోజకవర్గంలో సంవత్సరం కాకముందే అనేక సంక్షేమ పథకాలను అందించామని, అంతర్గత రహదారులు, కల్వర్టులు, బ్రిడ్జిలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు కోట్ల రూపాయలు వెచ్చించామని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో రైతన్నకు ప్రధాన సమస్య పంట పొలాలకు నీరందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, సీతారామ ప్రాజెక్ట్, అటు గోదావరి పరివాంతక ప్రాంతం కేంద్రంగా ఉన్నటువంటి ఈ నియోజకవర్గానికి పంట పొలాలకు నీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీని పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని తక్షణమే స్పందించారని అతి త్వరలోనే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తుమ్మలచెరువు, ఎర్ర బొక్కల చెరువు, తీగల చెరువు, పలు ప్రాంతాలలో పంట పొలాలకు సాగు చేసుకునే విధంగా సమృద్ధిగా నీరు అందిస్తామని ఆయన అన్నారు.

### నా గెలుపుకి మీ సహకారం తూళ్లూరి కృషి మరువలేనిది.

### స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయం మనదే.

ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యంత మెజార్టీతో తన గెలుపుకి తూళ్లూరి సహకారం మరువలేనిదన్నారు. పినపాక నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జిగా కీలక పాత్ర పోషించిన విజయానికి నిరంతరం పాటుపడి శ్రమించిన తుళ్లూరి బ్రహ్మయ్య కృషి మరో లేనిదని ఆయన అన్నారు. రానున్న సంస్థ గత ఎన్నికల్లో అంతా కలిసికట్టుగా పనిచేసే పంచాయతీ నుండి మొదలుకొని ఎంపీటీసీ, జడ్పీటిసి, ఎన్నికల్లో విజయ భేరి మొగించాలని, పదవుల్ని కైవసం చేసుకుంటామని కార్యకర్తలు నాయకులు ఎవరు అధైర్య పడవద్దని, వారి గెలుపుకి తన కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా







### నాకు రాజకీయంగా అక్కున చేర్చుకుని దీవించింది చండ్రుగొండ

### త్వరలోనే ఓ కొత్త ప్రణాలికతో గ్రామల రూపురేఖలు మార్చా బోతున్న

### అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

**చండ్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ప్రజా విజయోత్సవం, పనులజాతర కార్యక్రమంలో భాగంగా చండ్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు, ముందుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా రూ 3 కోట్ల 60 లక్షలతో వేసిన సీసీ, గ్రావెల్స్, రోడ్లను ప్రారంభించారు. 58 మందికి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా రూ 6 కోట్ల 74 లక్షల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధి కింద రూ 1కోటి 58 లక్షల 45 లు, ఎల్ ఓ సి కింద 80 లక్షలు 75వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 97శాతం రైతులందరికీ రూ 2 లక్షల లోపు రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కింద రూ 10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వాటిని కూడా అవసరం ఉన్న చోట మంజూరు చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. అలాగే అంగనవాడి నూతన భవనాలు నియోజకవర్గ వ్యాప్తంగా 100 నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం, మినరల్ వాటర్ ఉండేలా చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, క్రీడా సామాగ్రి, టింకరింగ్ ల్యాబ్‌లు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. చండ్రుగొండ మండలం రాజకీయంగా తనను అక్కున చేర్చుకొని నన్ను దీవించిందని ఇక్కడ ప్రజల రుణం అభివృద్ధి రూపంలో తప్పక తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, బడుగు శంకర్, చాపలమడుగు రాములు, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణబిక్ష పెట్టండి...!

**-ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోండి**

**-వేడుకుంటున్న కిడ్నీ బాధితులు మోలుగు మాటి సత్యం**





**కల్లూరు సూర్య న్యూస్(డిసెంబర్03):**

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలలో ఆర్థిక సంక్షోభం ఏర్పడితే వారి అవస్థలు వర్ణనాతీతం. కుటుంబ సభ్యుల భవిష్యత్తు భద్రత, ఇంటి యజమానిపై ఆధారపడి ఉంటుంది.ఇంటి యజమాని అచేతన స్థితిలో ఉంటే ఆ కుటుంబ పరిస్థితి భగవంతుడికెరుక. అటువంటి దుర్భరమైన స్థితి మండలంలో చంద్రుపట్ల గ్రామపంచాయతీకి చెందిన మొలుగుమాటి సత్యం పరిస్థితి. కిడ్నీలు పాడై తన భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారి మృత్యువుతో పోరాడుతున్నాడు. తన కళ్లేదుటే కుటుంబం ఆర్థిక స్థితిగతులతో, అవస్థల పడుతున్న తానేమి చేయలేక దీనంగా ఎదురుచూస్తున్నాడు.పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో కుటుంబ పోషణకు ఆటో నడుపుతూ జీవనం కొనసాగించానని తెలిపాడు. అకస్మాత్తుగా అనారోగ్య పాలవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారి అవస్థ పడుతూ తన ఆరోగ్యాన్ని కాపాడుకోలేని తన ఆర్థిక స్థితి దాతల సహాయం కోసం ఎదురుచూసేలా చేసింది.షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తన పరిస్థితే ఆగమ్య గోచరంగా ఉంటే కుటుంబమేమైపోతుందోనని ఆయుష్ ను కూడగట్టుకొని జీవిస్తున్నట్లు తెలిపాడు. తన భార్య హైమావతి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుందని తెలిపారు. ఎటుచూసినా ఆర్థిక సంక్షోభమే. ఆ కుటుంబానికి దాతల సహాయం అవసరం. అటు వంటి దీనస్థితిలో మోలుగుమాటి సత్యం కుటుం బం.సత్యం కి భార్య హైమావతి ,ఇద్దరు కువ ారైలు, కుమారుడు రాజేష్ ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుమార్తెలకు వివాహం చేశాడు. కుమారుడు ఎం ఫార్మసీ చదువుతున్నాడని తెలిపారు.ఆయన చదువులకు,నా మంద ులకు డబ్బులు లేక అవస్థపడుతున్నామని తెలిపారు. కరోనా తో అనారో గ్యానికిపాలై సావు బ్రతుకల నుండి బయటపడి ఏడాది తిరగకముందే మరలా అస్వస్థకు గురైనప్పుడు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకోగా తక్షణమే ఖమ్మం వైద్యశాలకు వెళ్ళమని చెప్పడంతో అక్కడ వైద్యులు పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పాడైపోయ ాయని డయాలసిస్ చేస్తేనే బ్రతుకుతాడని లేకపోతే కష్టమేనని తేల్చిచెప ్పడంతో తన శాయశక్తుల వడ్డీలకు లక్షకు పైగా తెచ్చి వైద్యం చేయించు కున్నానని అన్నారు.తనకు తెలిసిన వారి సమాచారంతో తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ చేయించుకుంటున్నానని అన్నారు.క ానీ రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయించుకోవడంతో వైద్యం కోసం నెలకి సుమారు 7000 రూపాయలు ఖర్చు అవుతున్నాయని అన్నారు.ఇంట్లో తింటానికి తిండితినే పరిస్థితే కష్టతరంగా ఉంటే, ఆటోలకు చార్జీలు లేక నరకం అనుభవిస్తున్నానని తెలిపారు. వైద్యం చేయించకపోతే ఏమైపోతానోనని భయబ్రాంతులకు గురై చేతకాని దీనస్థితిలో నా కుటుంబాన్ని ఆదుకోండంటూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాని కంట తడి పెట్టుకున్నాడు. ఇంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మోలుగుమాటి సత్యం కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలని దాతలను ఆశ్రయిస్తున్నట్లు అన్నారు.సహాయం చేయాలనే సంకల్పం కలిగిన మానవతావాదులు ఎవరైనా ఉంటే ఆర్థిక సాయం అందించే వారు ఫోన్ నెంబర్ 8897517538 ని సంప్రదించగలరు.

## వితంతు మహిళలకు వెంటనే పెన్షన్లుఇవ్వాలి

**-వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు మహిళల ధర్నా**




**వైరాసూర్యమేజర్ న్యూస్:**

మహిళా సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న వితంతువు పెన్షన్లు వెంటనే ఇవ్వాలని వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాలో మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాకముందు నుంచి పెండింగ్ లో ఉన్న ఆన్లైన్లో అయ్యి ఇంతవరకు రాలేదని భర్తను కోల్పోయి కుటుంబాలు పోషించుకోలేక మహిళల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు మహిళా సంఘం నాయకురాలు మాజీ ఎంపీపీ బొంతు సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాల నుంచి భర్తలు చనిపోయిన వితంతు మహిళలు ఆసరా పెన్షన్లు మంజూరు కాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మున్సిపాలిటీ ఆఫీసులో ఆన్లైన్ రికార్డ్ చేసిన ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ జాబితాలో పేర్లు మిస్ అయి నేటికీ ఆసరా పెన్షన్లు రావడం లేదు వెంటనే ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ఇబ్బందుల్లో ఉన్న వితంతు మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు మచ్చ మణి మహిళా సంఘం పట్టణ కార్యదర్శి తోటకిష్ట వేణి కమిటీ సభ్యులు కాంసాని మల్లికాంబ బత్తుల ప్రమీల భూక్య విజయ చింతనీపు సులోచన తాటి కృష్ణ కుమారి సేవ కళావతి ప్రియాంక మాడపాటిసుజాత సుభద్ర బిబి వెంకటరమణ ప్రసన్న లక్ష్మి తులసి అమీరు నిషా తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం



**కల్లూరు సూర్య న్యూస్(డిసెంబర్03)::**

మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామానికి చెందిన మొలుగుమాటి సత్యం రెండు కిడ్నీలు పాడై అనారోగ్యముతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో బాధితుడికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. గత ఏడాది కాలంగా రెండు కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సత్యం నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించడానికి నెలకు మందులకు 5 వేలు ఖర్చవుతుందని తెలపడంతో తమవంతుగా ఒక నెలకు మందులకు సరిపడు ఖర్చులకు గాను ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి నలగట్ల గురవయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్, కొప్పుల గౌతం బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎంపీడీజీ



**కల్లూరు సూర్య న్యూస్(డిసెంబరు03):**

తెలంగాణ రాష్ట్రములో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం కల్లూరు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఉన్న పోలింగ్ బూత్ లను ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ.ఓ సురేష్ బాబు, ఈవో నందిశెట్టి నాగేశ్వరరావుతరితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**-దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ**



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతేగాక దివ్యాంగ బాల బాలికల తల్లి దండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి జైపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు.అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. సమగ్ర శిక్ష అభియాన్, తెలంగాణ ప్రభుత్వం వారు అందించిన వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, పి.ఎస్. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు స్వప్న , ఉపాధ్యాయులు సైదులు, వాసు, లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, శ్రావణి ఐ.ఈ.ఆర్.పి. వల్లంకొండ అజిత, ఫిజియో థెరపిస్ట్ జి. వసంత, ఓ.ఎస్. పద్మావతి, సైదమ్మ యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వృద్ధులకు అన్నదానం





**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో రాయల నాగేశ్వరరావు తల్లి స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను ఆదుకోవడంలోనే మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు రాయల నాగేశ్వర రావు కుటుంబ సభ్యులు ఈరోజు అన్నదానం నిర్వహించడం ఓ మంచి కార్యక్రమం అని అన్నారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్రావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు వై బుచ్చి రామారావు రాయల వాసు రాయల రోజారాయల శ్రీదేవి ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**కల్లూరు సూర్య న్యూస్( డిసెంబర్03)**

మండల పరిధి రామకృష్ణాపురం గ్రామ శివారులో కొర్లగూడెం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన జొన్నిబోయిన నాగ భూషణం,వయస్సు 45 మృతి చెందాడు. కూరగాయలు అమ్ముకుని ఇంటికి వెళుతున్న తరుణంలో కల్లూరు నుండి సత్తుపల్లి వైపు వెళ్తున్న టాటా ఏ సి వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్సై తోట నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# నిపుణుల బృందానికి వరద నష్టం వివరాలను తెలియజేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం (సూర్య బ్యూరో):** మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు విచ్చేసిన ఇటీవలి వరద నష్ట అంచనా నిపుణుల బృందానికి వరద తీరు, చేపట్టిన చర్యలు, నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, నిపుణుల బృందంతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు సంభవించిన భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి అని తెలిపారు. 229 గ్రామాలలో, 42 పట్టణ ప్రాంతాల్లో 53 వేల 430 మంది జనాభా ప్రభావితమయ్యారని, 59 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి 9516 మందిని శిబిరాలకు తరలించడం జరిగిందని తెలిపారు. 6 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 30 లక్షల ఎక్స్గ్రేషియాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. 15 వేల 258 ఇళ్లు దెబ్బతిన్నాయని, ఇంటికి జరిగిన నష్టానికి గాను 16 వేల 500 లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించినట్లు తెలిపారు. పంట, ఆస్తి, జంతు, మత్స్య సంపద, పాఠశాల, ఆసుపత్రి భవనాలు, విద్యుత్, మౌళిక సదుపాయాల, నీటిపారుదల వనరులు, తదితర వాటికి నష్టం జరిగిందని, వివిధ శాఖల పరిధిలో 672.78 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు తెలియజేసారు. సమావేశంలో సిబిఆర్ఐ డైరెక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, 17 సభ్యుల బృందం పిడిఎన్ఏ (పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్) కొరకు వచ్చినట్లు తెలిపారు. నష్టం ఎంత జరిగింది. రికవరీ ఎంత అవసరం, పునర్నింర్మాణం కు ఎంత అవుతుందనే అంచనా చేయడానికి వచ్చామన్నారు. వివిధ జిల్లా అధికారుల నుండి నష్టం వివరాలు సేకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్నామని తెలిపారు. అధికారులు సమగ్రమైన, స్పష్టమైన నివేదిక ఇవ్వాలని, నివేదికలు క్షేత్ర పరిశీలనల ప్రకారం సహాయానికి నివేదిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరికోత మిషన్‌లో పడిన రైతు

## –తీవ్ర గాయాలతో బయటపడ్డ వైనం




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధి లోని మంగాపు రతండా కు చెందిన గుగులోత్ శ్రీనివాసరావు అనే రైతు కు రెప్పపాటు లో ప్రమాదం తప్పింది. మంగళవారం తన పొలంలో వరికోసే యంత్రంతో వరి కోయిస్తున్నారు. కాగా ధాన్యం యంత్రం డబ్బా (ధాన్యం నిల్వ చేసే) నిండి కిందపోతుండటంతో వాటిని సరి చేసేందు కు యంత్రం డబ్బా వద్దకు వెళ్లి ధాన్యం ను పక్క కు సరి చేస్తున్నాడు... ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తన షర్టు తగిలి మిషన్ శ్రీనివాసరావు ను యంత్రం గుంజుకుంది. అంతే అందులో ఇరుక్కపోయాడు. పక్కన ఉన్న రైతులు గమనించి అరుపులు, కకలు వేయటంతో మిషన్ డ్రైవర్ వెంటనే నిలిపివేశాడు. అప్పటికే అందులో ఇరుక్కోవ టంతో మిషన్ కు సంబంధిం చిన పళ్లు ఒంటినిండా కుచ్చుకున్నాయి .కదిలే పరిస్థితి లేదు. నొప్పులకు తట్టుకో లేక అవస్థలు పడ్డాడు శరీరం లోకి వెళ్లిన సువ్వలను గుంజేందుకు సహచర రైతులు తీవ్రంగా శ్రమించారు. మిషన్ డ్రైవర్, గ్రామస్తులు కలిసి అతనిని బయటకు తీసేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. అర్ధనాథాలతో కన్నీరు మున్నీరుగా విలపించారు. డబ్బా పార్లను ఎక్కడెక్కడ తొలగించి అతి కష్టం మీద ఎటిక్యాలకు బయటకు తీశారు. అక్కడ నుంచి అతనిని నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు.

# కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

## –చేసిన రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## –ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

## –లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి







**కూసుమంచి/ఖమ్మం (సూర్య బ్యూరో):** మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. పర్యటనలో మంత్రి, జీళ్ళచెరువు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ కేంద్రానికి వచ్చిన మంత్రిని కేంద్రం ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. అనంతరం మల్లెపల్లి గ్రామంలో రూ. 29.70 లక్షలతో, గట్టుసింగారం గ్రామంలో రూ. 20 లక్షల, కూసుమంచి గ్రామంలో రూ. 53 లక్షలు, నర్సింహులగూడెం గ్రామంలో రూ. 15 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ. 17.28 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సంవత్సరం క్రితం ఇదే రోజు పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల, రైతుల రాజ్యమని తెలిపారు. గత ప్రభుత్వం 7.19 లక్షల కోట్ల అప్పు చేస్తే, ప్రస్తుతం అప్పు కింద ప్రతి సంవత్సరం 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేకున్న, రైతు సంక్షేమం కోసం 27 రోజుల్లో 21 వేల కోట్లు రెండు లక్షల రూపాయల అప్పు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం లోపే యువతకు 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. మహిళలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ప్రభుత్వం క్వింటాలుకి 500 రూపాయల బోనస్ ఇచ్చి పండుగ చేసిందన్నారు. గతంలో క్వింటా ధాన్యానికి 8 నుండి 10 కిలోల తరుగు తీస్తే ఇప్పుడు ఒక్క కేజీ కూడా తరుగు తీయలేదన్నారు. రైతు భరోసా ను సంక్రాంతి తరువాత ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈనెల 5 న యాప్ ప్రారంభం చేయనున్నట్లు, ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయని, పేదవారిలో కడు పేదవారికి మొదటగా ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలన్నారు. పేదవారికి 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. గత10 సంవత్సరాలు ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 77 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ధాన్యం దిగుబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ రాలేదన్నారు. రైతులు మోములో ఆనందం చూస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వం పేదవారి శ్రేయస్సు కోసం పని చేస్తుందని, పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడత లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు,రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయనున్నట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 99 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం వచ్చిందని ఆయన తెలిపారు .ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏ దళారికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి పేదవారికి ఇళ్ళు ఇచ్చితీరుతుందని మంత్రి అన్నారు .రాబోయే నాలుగు సంవత్సరాలు కూడా ఈ ప్రభుత్వం ఉండే విధంగా పనిచేస్తామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి......

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టి.ఎన్.జి.ఓస్. ఫంక్షన్ హాల్ లో జిల్లా మహిళా, శిశు దివ్యా ంగుల, వయో వృ ద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటా్లడుతూ, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహద పడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని, చిన్న, పెద్ద కష్టాలైనా ధైర్యంగా ఎదుర్కొనే గుండె ధైర్యం కలిగినవారని, ఏ కష్టం వచ్చినా కలెక్టర్ గా కాకుండా కుటుంబ



సభ్యుడిగా నేను మీకు అండగా ఉంటానని, ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. అర్హత మేరకు ప్రతి ప్రభుత్వ పథకం ద్వారా దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యం త్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పట్టుదలతో ముం దడుగు వేసి దివ్యాంగులు అన్నీ రంగాలలో రాణించా లన్నారు. అనంతరం అంతర్జాతీయ దివ్యా ంగుల దినోత్సవం సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీ లలో గెలుపొందిన దివ్యాం గులకు బహు మతులను, సర్టిఫికేట్లు, ప్రశం సా పత్రాల ను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు......

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

## -వైఎస్ఆర్ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

## -సిఎం. కప్ బ్రోచర్, లోగోను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో విలీనమైన, నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 4 కోట్ల 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వైయస్సార్ కాలనీ ప్రజల అభ్యర్ధన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఖమ్మం ఆర్టీసి అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ నుంచి వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ వైపు నుండి మండలానికి వెళ్ళే రోడ్డులో బస్సులు లేక పాఠశాల విద్యార్థినులు, మహిళలకు ఇబ్బంది ఉన్నందున ప్రత్యేకంగా బస్సు వేయాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలు, నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల దగ్గర మౌళిక వసతులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, దానిని నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు తెచ్చామని అన్నారు.వైయస్సార్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్య పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్ వెంటనే కేటాయించాలని మంత్రి సూచించారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక అరాచకాలు జరిగాయని, వీటిని విచారించి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలని అన్నారు.అనంతరం సిఎం కప్ క్రీడా పోటీల బ్రోచర్, లోగో లను మంత్రి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు.లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. సమాచారానికి రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 9154388989/040-23251555, వాట్సాప్ నెంబర్ 9440446106, ఇ-మెయిల్ dg_acb@telangana.gov.in, ఖమ్మం రేంజ్ 9154388981/ 0874-2228663, ఇ-మెయిల్ dsp_acb_kmm@telangana.gov.inను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభ విజయవంతం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 2 ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూమాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన మీటింగు కు ఖమ్మం జిల్లా నుండి సహకరించినటువంటి వివిధ రంగాల ఉద్యోగస్తులు లాయర్స్ డాక్టర్స్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాంట్రాక్టింగ్ ఎంప్లాయిస్ రిటైర్ ఉద్యోగులు రాజకీయ నాయకులు అందరికీ మాల మహానాడు తరపున అభినందనలుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి మాలల సింహగర్జన మీటింగుకు కదం తొక్కి ఖమ్మం జిల్లా నుండి లక్షలాదిగా తరలివచ్చిన మాల ఆత్మీయ బంధువులకు అందరికీ ఖమ్మం జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు వివిధ గ్రామాల నుండి స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని వచ్చినటువంటి ప్రతి మాల ఆత్మీయులకు కుల బంధువులకు ప్రత్యేకమైన అభినందనలు జిల్లాలో మాల మహానాడు నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా మాల సమాజం కోసం పనిచేసినందుకు ప్రత్యేకమైన అభినందనలు నియోజకవర్గాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రతి గ్రామానికి ఎస్సీ వర్గీకరణ విషయాలు తెలియజేస్తూ సమన్వయంతో తరలించినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం గ్రామాల నుండి మన నాయకులు చెప్పిన పిలుపు అందుకొని తరలివచ్చిన ప్రతి ఒక్క మాల కుల ఆత్మీయులకు బంధువులకు విజయవంతం చేసినందుకు ప్రత్యేక అభినందనలుఈ కార్యక్రమంలో లింగాల రవికుమార్, పేరం మల్లయ్య, వరద నరసింహారావు, కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు, దామల్ల సత్యం, మోటపోతుల బాబురావు, మెట్టు వెంకటేశ్వర్లు, తురక నాగేశ్వరరావు, కొప్పుల లక్ష్మీనరసింహారావు, తలారి రాధాకృష్ణ, కొరివి దయానందు, చింతపల్లి వెంకటేశ్వర్లు, గాదరి బాబు, కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాభాయ్) తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సత్తుపల్లి/ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఈనెల 5న రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ &కమ్యూనికేషన్, పరిశ్రమలు& వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రివర్యులు శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు పాల్గొని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్, మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులతో మంగళవారం చర్చించారు. దాదాపు పదివేల మంది రైతులు ప్రజలు ఈ సభలో పాల్గొననున్నట్లు, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, జర్మనీ హాంగర్ టెంట్, క్వాలీటి సౌండ్ సిస్టమ్, సరిపడ కుర్చీలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఫుడ్ పార్క్ సంబంధించిన అన్ని అంశాలు తెలియపరిచేలా స్టాల్స్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రోటోకాల్ విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధిక ారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా నాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్, టీజీఐఐసీ సిఈ వినోద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర, జోనల్ మేనేజర్ మహేశ్వరరావు, కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ రాజేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు

## –రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

కూరగాయలను పండించే రైతులే నేరుగా వచ్చి రైతు బజార్ లో వ్యాపారం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ లో భక్త రామదాసు కళాక్షేత్రం ప్రక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలం నందు మునిసిపల్ సాధారణ నిధులు 41 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టిన షెడ్లు, ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్ కు వచ్చి కూరగాయలను అమ్ముకోవడం వల్ల వినియోగదారులకు, రైతులకు లాభం చేకూరుతుం దని అన్నారు. రఘునాధపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి మార్కెట్ స్థలం నందు నిర్మిస్తున్న షెడ్లు, ప్లాట్ ఫార్మ్ లలో కూరగాయలు అమ్ముకోవాలని మంత్రి తెలిపారు. నగరంలో ఉన్న ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుతాయని, ఎక్కడా దళారులు రావడానికి వీలు లేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# సెలబ్రిటీ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభం

## –ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్




**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్**

మగువల అందానికి ప్రతి రూపం,& యువకుల హెయిర్ స్టైల్ ను కూడా అందంగా చూపడంలో కేరాఫ్ బ్యూటీ సెలూన్లు కేరాఫ్ అడ్రస్ గా నిలిచాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం నగరంలోని మమత రోడ్ ప్రాంతంలో ఆహా ఏమి రుచి ఫ్యామిలీ రెస్టారెంట్ చెంతన నూతన సెలబ్రిటీ లగ్జరీ ఫ్యామిలి సెలూన్ ను మంగళవారం మంత్రి తనయుడు యుగంధర్ ప్రారంభించి మాట్లాడారు. సాంబశివరావు హెూటల్ బిజినెస్ లో స్థిరపడి వున్నప్పటికీ బ్యూటి సెలూన్ రంగంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రంగంలో కూడా సాంబశివరావు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం అందానికి తుది మెరుగులు దిద్దడంలోనూ.. శుభకార్యాలకు ముస్తాబు చేయడంలోనూ.. ఈబ్యూటి సెలూన్లు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందన్నారు..మనిషి అవసరాలకు అనుగుణంగా కూడా ఖమ్మం నగరం ఇటు వస్త్ర వ్యాపార రంగంలోను, రెస్టారెంట్లు, జిమ్, బ్యూటి సెలూన్ల విభాగంలోనూ హైద్రాబాద్ నగరానికి ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం పోటీపడుతుందన్నారు. అనంతరం సెలూన్ అధినేత డాక్టర్ తుమ్మల యుగంధర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సరిపూడి రమాదేవి, సతీష్, మిక్కిలినేని నరేందర్, సెలూన్ అధినేత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్) –**




జిల్లాలో మంగళవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఈ సీజన్ లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఏడు ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, గోదావరి వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. పలుమార్లు గోదావరి పెరిగినప్పుడు భద్రాచలం పట్టణ వాసులకు చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాల ను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్ , శ్రీనివాస చారి ఐశ్వర్య రవి పాల్ అధికలాం, సాయిబాబా, ప్రదీప్ కుమార్, వరుణ్, మోతిలాల్, శ్రీనివాస్ ఉన్నారు.

# ఫార్మసికి మంచి భవిష్యత్

## –విద్యాభివృద్ధిలో పిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## –డి ఎం హెచ్ ఓ కళావతి బాయి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఫార్మసికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కళావతిబాయి తెలిపారు. ఫార్మసి పూర్తి చేస్తే ఉపాధి దొరకడంతో పాటు సేవా రంగంలో ఉన్న తృప్తి కలుగుతుందన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున మంగళవారం కొణిజర్ల మండలం తుమ్మల పల్లికి చెందిన బి ఫార్మసి విద్యార్థిని పందిళ్ల ఉషారాణికి రూ. 20వేల చెక్కును అందజేశారు. పిఎస్ఆర్ ట్రస్టు ఉషారాణికి –మూడు సంవత్సరాల నుండి చదువు నిమిత్తం ప్రతి యేటా రూ.20వేలను అందిస్తుంది. ఈ సందర్భంగా కళావతిబాయి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పిఎస్ఆర్ ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ట్రస్టు దోహదపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిస్తే ఉపాధికి కొరత లేదన్నారు. పిఎస్ఆర్ ట్రస్టు విద్యా సేవలో మరింత పురోగమించాలన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన, వివిధ సాంకేతిక కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న వారికి ఆర్థిక చేయూతనందించేందుకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్హెచ్వో డాక్టర్ సైదులు, ఉషారాణి తల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 2 ఖమ్మం నగరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం నగరంలోని 23 24 డివిజన్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించి డివిజన్లోని తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ముఖ్యంగా కార్యకర్తలఅందరికీ తెలియజేస్తూ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య, వడ్డెం విజయ్, నా గండ్ల మురళి, జొన్నలగడ్డ వెంకటరత్నం, సాకాని నాగరాజు,డివి సత్యనారాయణ పాల్గొన్నారు

# మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో నాసా ప్రాజెక్ట్ విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య మమిళ్ళగూడెం పాఠశాల యందు నాసా ప్రాజెక్ట్ విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రామారావు పిల్లలను ఉద్దేశించి నాసా ప్రాజెక్టులో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. కోఆర్డినేటర్ కృష్ణారావు మాట్లాడుతూ, నాసా యొక్క ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. ప్రపంచంలో టెక్నాలజీ ఎలా వేగంగా అభివృద్ధి చెందుతుందో మరియు విద్యార్థులు దానిని ఎలా అనుసరించి అభివృద్ధి చెందాలో గమనించవలసిన అంశాలను స్పష్టంగా వివరించారు. నాసా కాంటెస్టో పిల్లలు సాధించిన విజయాలను గురించి సాధించవలసిన విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రిన్సిపాల్ నీరజ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం చేతన్ మధుర్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ సైదు బాబు, నాసా ఇన్చార్జి చందన,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం

### -మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగుల సంక్షే మం కోసం ప్రభు త్వం పాటుపడుతు ందని నేలకొండపల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్న పూసల సీతారాములు పేర్కొ న్నారు.మండల కేంద్రంలోని దివ్యాంగుల ఆత్మగౌరవ భవ నం వద్ద దివ్యాంగుల దినో త్సవం ను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పలువురు దివ్యాంగులను ఘనం గా సన్మానించారు .దివ్యాంగుల కు పింఛన్ పెంచి వారి జీవితాలలో వెలుగులు చూసు ్తందని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగుల కు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు.భవన నిర్మాణం కోసం మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య,బీజెపీ మండల అధ్యకుడు పాగర్తి సుధాకర్,మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వ రరావు, సంఘ నాయకులు రామకృష్ణ, గడుపుడి భాస్కరరావు,కొరివి వీరన్న,లక్ష్మి,రామారావు,పి స్వామి పిల్లి నాగరాజు, నాగేశ్వరరావు, తిరుపమ్మ,గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది

### – మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 3న తన ప్రాణాలను అర్పించిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకు ంటూ, నాడు కేసీఆర్ అరెస్టుకు నిరసనగా నవంబర్ 29న ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శ్రీకాంతాచారి ఐదు రోజుల పాటు గాయాలతో పోరాడి, చివరకు డిసెంబర్ 3, 2009న 'జై తెలంగాణ' నినాదంతో తుదిశ్వాస విడిచ ారు" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంత ాచారి చేసిన ఆత్మార్పణం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్ ్తందని, తెలంగాణ ఉద్యమ విజయానికి ఆయన త్యాగం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మనమంతా అమరవీరుల త్యాగాలను సర్మించు కుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని నామ తెలిపారు.

# అధిక పత్తి కొనుగోలు జిన్నింగ్ గాని పరిస్థితి..సీసీఐ పత్తి కొనుగోలు నిలివేత

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్3) మండలంలోని సీసీఐ కేంద్రంలో నా ల్గు రోజుల పాటు పత్తి కోనుగోలు నిలిపివేస్తున్నట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ చ్కెర్మన్ బీ.రాంబాబు తెలిపారు. జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో పత్తి నిల్వలు అధికంగాఉన్నాయన్నారు.పత్తి జిన్నింగ్ కాకపోవటంతో నిల్వలు పెరిగాయన్నారు. దీంతో 4,5,6,8 తేదిలలో పత్తి కొనుగోలు నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.రైతు సోదరులు సహకరించాలని కోరారు.

# దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాకపోతే ఎమ్మెల్యే కాంపు కార్యాలయం ముట్టడి చేస్తాం

### -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ఃు**



వైరా మండలం లో ఇరవై వేల ఎకరాల్లో వరి పంట సాగు అయితే దాని లో తొమ్మిది వేల ఎకరాల్లో దొడ్డు రకాల అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా మండలం లో ఏర్పాటు చేసిన 21 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు మాత్రమే దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కి అవకాశం ఉందని దీన్ని వల దొడ్డు రకాల ధాన్యం రైతులు అతి తక్కువ ధరకు అమ్ముకునే స్థితికి వచ్చింది అని దొడ్డు రకాల కొనుగోలు కేంద్రాలు పెంచాలని గత ఇరవై రోజుల క్రితం రైతులు వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్ దృష్టి కి తీసుకువచ్చిన వ్యవసాయ శాఖ స్పందించలేదు అని కొనుగోలు కేంద్రాలు పెంచాకపోతే వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రైతులను కదిలించి ముట్టడి చేస్తాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు లోపు కూడా పూర్తిస్థాయిలో కాలేదు అన్నారు, రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో సర్వే నిర్వహించి రైతులు నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించారు రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మండల అధ్యక్షులు మేడా శరబంధి, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, ఎస్ కె జానిమీయా, సంక్రాంతి నర్సయ్య, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ,వడ్లమూడి మధు, ఎస్ కె మజీద్, బి రెహెన పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.. సక్రు నాయక్

### -అసంఘటిత కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్మాణం జరపాలి.. టియుసిఐ యూనియన్ నాయకులు సక్రు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 3) మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహిస్తున్న అసంఘటిత కార్మికులు,కార్మిక నాయకులు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ర్యాలీలో పాల్గొన్న కార్మిక సంఘం.అసంఘటిత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.టియుసిఐ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అమాలీ కార్మికులు కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నుండి వస్తున్నటువంటి బెనిఫిట్స్ ను అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న నేటికీ కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందినరని టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో కార్మికుల జనవరి బాడీ సమావేశంలో ధరావత్ సక్రు అధ్యక్షుతన జరిగింది,రామయ్య మాట్లాడుతూ.. అసంఘటిత రంగంలో పనిచేసినటువంటి లక్షల మంది కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తింపజేయక వారు బానిసలుగా పనిచేసినటువంటి పరిస్థితి ఉన్నది కనుక వారికి కనీస వేతనం చట్టం కూడా అమలు చేసే పరిస్థితి లేదు.పని ప్రదేశంలో వారు కనీస సౌకర్యాలు లేవు దీని పరిస్థితి ఉన్నది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి వారిని గుర్తించాలని ఆటో హమాలీ కాంట్రాక్టు కార్మికులకు పని చేసే వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నుండి వస్తున్నటువంటి బెనిఫిట్స్ ని కూడా ఆ కార్మికులకు వర్తింపజేసే విధంగా తీసుకో వాలని గ్రామపంచాయతీలో పనిచేస్తుంటే కార్మికులకు గత మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడం వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే వారికి వేతనాలు మంజూరు చేయాలని అదేవిధంగా మధ్యాహ్నం భోజనం లేక ఇబ్బంది పడుతున్నారు వారికి కూడా వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమావేశ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాసు జిల్లా నాయకులు జోగ నాగేశ్వరరావు వీరన్న భాష లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

### - 100 రూ. సభ్యత నమోదుతో 5 లక్షల ప్రమాద భీమా

### -టిడిపి ఖమ్మం పార్లమెంటరీ అడహాక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డిరామనాథం

**మధిర, సూర్య మేజర్ న్యూస్**









తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించి 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా టీడీపీ సభ్యత్వ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గ వ్యాప్తిగా ఖమ్మం పార్లమెంట్ అడ్హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మరియు మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగ ుతుంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రతి గ్రామంలోనూ, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఈ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు1500 మంది టిడిపి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు తెలియజేశారు. దీనిలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆన్లైన్ సభ్యత్వాలను నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వార్డులోనూ కొత్తగా టిడిపి పార్టీ పై అభిమానంతో సభ్యత్వాలు నమోదు అవుతున న్ందుకు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారిని అభినందిస్తూ కొత్త సభ్య త్వం నమోదు చేసుకున్న వారిని అభినందిస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజ ంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థాన ం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని అన్నా రు.రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచా రన్నారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందిం చనున్నాట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక మాజీ కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ నాయకులు అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఈశ్వర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**-ఆరు గ్యారంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం**

**-విలేకరుల సమావేశంలో బి.జే.పి జిల్లా అద్యక్షులు గల్లా సత్యనారాయణ,తాండ్ర వినోద్ రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పాలన చూస్తూ ఉంటే కాంగ్రెస్ గ్యారెంటీల గారడి 6 అబద్ధాలు 66 మోసాలు అన్న చందంగా ఉందని ఆరోపించారు.రైతు భరోసా పేరుతో 15 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తామని సంవత్సరం పూర్తయిన నేటి వరకు ఎందుకు రైతు భరోసా విడుదల చేయలేదో తెలియచేయాలని, రైతు కూలీలకు 12 వేల రూపాయల భృతి ఇస్తామని చెప్పారని నేటి వరకు అవి అమలు చేయలేదని, నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని సంవత్సరం పాలన పూర్తయిన నేటి వరకు ఒక్క ఇంటికి నిర్మాణం కూడా చేయలేదని సంవత్సరం పాలన పూర్తయిన నేటి వరకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమరవీరులకు 250 గజాల స్థలం ఇస్తామని వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి నీటి వరకు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు, ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించని కారణంగా పేదలకు ఉచిత వైద్య ఫలాలు దక్కడం లేదని ప్రతి



ఆడబిడ్డకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి నేటి వరకు ఎందుకు అమలు చేయలేదో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను చేసిన మోసాల పైన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, నున్నా రవికుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్, ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, జిల్లా నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, కోయినేని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని పరిశీలించిన ఏడీప ఎస్. విజయ్ చంద్ర

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



తేమ 17 శాతం లోపు ఉన్న దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చందర్ అన్నారు. మంగళవారం మధిర వ్యవసాయ మార్కెట్లోని వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ తేమశాతం 17 లోపు ఉన్న వడ్లను కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. గ్రేడ్ ఏ (సన్న రకం) - రూ.2320/-సాధారణం (దొడ్డు రకం)- రూ.2300/-మరియు సన్నారకానికి తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలుమధిర,మడుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి కప్పు ఆటల పోటీల్లో పాల్గొనండి.. ఎంపీడీవో

**-యువత ఈ క్రీడా పోటీలను ఉపయోగించుకోవాలి.. ఎంపీడీవో**

**-సీఎం కప్పు ఆటల పోటీల్లో పాల్గొనదలచిన వాళ్లు ఆన్లైన్లో అప్లై చేసుకోండి.. మండల పరిషత్తు కార్యాలయం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్3)తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహిస్తున్న తరుణంలో, సింగరేణి మండలంలోని ఆటల పోటీల్లో పాల్గొన్న వాళ్లు.. తేదీ 7-12-2024 నుండి ప్రారంభమయ్యే సీఎం కప్ క్రీడా పోటీలో గ్రామపంచాయతీ స్థాయి మండల స్థాయి జిల్లా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనదలచిన వారు సీఎం కప్పుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరనైనది గ్రామ పంచాయతీలో తేదీ. 7-12-2024 మరియు 8-12-2024, మండల స్థాయిలో తేది. 10-12-2024 నుండి 12-12-2024, జిల్లా స్థాయిలో 16-12-2024 నుండి 21-12-2024, రాష్ట్ర స్థాయిలో 27-12-2024 నుండి 2-1-2025 వరకు పోటీలు నిర్వహించబడును ఈ పోటీలో పాల్గొనదలచిన వారు online web.., cmcup2024.telangana. gov. Inలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొన వలెను.ఈ పోటీలు జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ కేటగిరిలో పోటీలు నిర్వహించబడుతుంది పోటీలో పాల్గొనే వారు అర్హతలు వయస్సు నిర్ధారణ తదితర వివరాలు వెబ్సైట్లో పొందుపరచుకొనవలెననిపరిషత్కార్యాలయం తెలియజేశారు.

## గురుకులాల పోరుబాట

**-గురుకుల పాఠశాలలను పరిశీలించి,పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే ధైర్యం కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉందా!!**

**-కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను భ్రష్టు పట్టిస్తుంది..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి**

**-కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గురుకులాలను పెట్టి సదుపాయాలు కల్పించారు**

**-కార్పొరేట్ పాఠశాలల కంటే గురుకులాల్లో ఎక్కువ విద్యార్థులు నివసిస్తున్నారు..**

**-బడుగు బలహీన వర్గాల నిరుపేదల విద్యార్థుల కోసం కేసీఆర్ సంకల్పించిన సంకల్పాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారిస్తుందా!!**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి కారేపల్లి(డిసెంబర్ 3)మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ దిశా కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్ మంగళవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రెసిడెన్సి పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ దిశా కమిటీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్ తన ఆవేదనను వెల్లబుచ్చారు.కనీస సౌకర్యాలు లేకుండా ఇరుకు గదులలో సది అయినటువంటి సదుపాయాలు లేక గాలి వెలుతురు లేక గురుకులాలు దర్శన మిస్తున్నాయి అన్నారు.బలమైన పౌష్టిక ఆహారం నాణ్యమైన విద్య లేకపోతే ఎక్కువ నష్టపోతారన్నారు.తక్షణమే రాష్ట్ర మంత్రులు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు అస్వస్థత గురై 40 మందికి పైగా విద్యార్థులు చనిపోయారన్నారు.బడుగు బలహీన బీసీ వర్గాల పిల్లల గురుకులాల ఇబ్బందులపై ముగ్గురు మంత్రులు మౌనంగా ఉండటం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.కొంతమంది గురుకులాల ఉద్యోగులు కాంగ్రెస్ ఏజెంట్లుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు

## ప్రభుత్వ సేవలను దివ్యాంగులు వినియోగించుకోవాలి

**- ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ప్రభుత్వ సేవలను ప్రతి దివ్యాంగుడు వినియోగించుకోవాలని సీఎంఓ రాజశేఖర్ అన్నారు. పెనుబల్లి మండలంలోని ఎంపీపీఎస్ పెరబలి నందు దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సూచనలతో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారి సీఎంఓ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలు ఇంటి వద్దే విద్య, భవిత సేవలు, ఫిజియోథెరపీ, చిన్న చిన్న సర్జరీలు, సదరన్ సర్టిఫికెట్స్ వినియోగించుకోవాలని సూచించారు. ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రతిరోజు పాఠశాలకు హాజరైతే టి ఏ, ఎస్కార్ట్ ఎలమెంట్స్ అందిస్తారని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం చేపట్టే వివిధ రకాల కార్యక్రమాలను తల్లిదండ్రులు తెలుసుకొని తమ పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ప్రత్యేక ఉపాధ్యాయులు మంజుల, మురళీకృష్ణ, ప్రజ్ఞ, నాజియా, ప్రసాద్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేయాలి




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
డిసెంబర్ 7, 8, తేదీలలో గ్రామస్థాయిలో, డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల స్థాయిలో జరిగే సీఎం కప్-2024 క్రీడా పోటీలను విజయవంతం చేయాలని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి లు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల కమిటీ, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో డిసెంబర్ 7, 8 తేదీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు, మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తో పాటు మరో మూడు క్రీడలు నిర్వహించబడతాయన్నారు. క్రీడల పట్ల ఆసక్తి గల ఉత్సాహవంతులైన క్రీడాకారులు సీఎం కప్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కంభం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్వరలో ఇందిరమ్మ ఇల్లు



**-ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయండి**

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

వేంసూరు మండలం కుంచపర్తి గ్రామం ,లకుంచపర్తి గ్రామం లో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా లింగపాలెం గ్రామం లో కోటి రూపాయలు తో బిటి రోడ్ శంకుస్థాపన మరియు 40 లక్షలు ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్యేల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో మీ గ్రామ అభివృద్ధి కీ ఎంతో సహకారం అందించాము అని, త్వరలో రానున్న స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి అని అని గ్రామస్తులకు తెలియజేసారు. బి అర్ ఎస్ ప్రభుత్వం బోగస్ ప్రచారాలను తిప్పికొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాల్లో 5 గ్యారంటీ పథకాలు అమలు ప్రతి పక్షానికి చెంప చెల్లు మనేలా దేశ చరిత్ర లోనే 2 లక్షలు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మహిళ మణులకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు మరియు 500 రూపాయలు కే గ్యాస్ బండ అందిస్తున్న అందుకు గ్రామ, పట్టణ మహిళల్లో పండుగ వాతావరణం... రుణమాఫీ, సన్న రకం వరి ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందించినందుకు రైతు సోదరులు పండుగ చేసుకుంటున్నారు అని త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా ప్రారంభించటం జరుగుతుంది అని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి ని అందిస్తున్న ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి , రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల , మంత్రివర్యులు పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు డిసెంబర్ 5 వ తారీకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ లో జరగబోయే ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్తుపల్లి నియోజకవర్గం లో గ్రామాల్లో, పట్టణాల్లో సంబరాలు మనం అందరం చేసుకోవాలి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఎమ్మార్వో ఆర్ బ్ల్యూ ఎస్ డి ఈ, స్పెషల్ ఆఫీసర్, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, జెల్ది జగన్ మోహన్ రావు ,కుక్కపల్లి శ్రీను, కోటి స్వామి ,దొడ్డా శ్రీను, సుబ్బారెడ్డి మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కుంచపర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కుంచపర్తి ఇందిరమ్మ కమిటీ,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కన్నీరే మిగిలింది.. కేంద్ర బృందానికి వరద బాధితుల గోడు

**-పశువులు కొట్టుకుపోయాయి, -పొలాల్లో ఇసుక మేటలు వేశాయి**

**-కేంద్ర బృందానికి వరద బాధితుల గోడు, -దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తున్న సెంట్రల్ టీం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మంగళవారం తిరుమలాయపాలెం మండలం అజ్మీరాతండా గ్రామపంచాయతీ పరిధిలోని రాఖాసితండా ఆవాసం నందు వరద నష్టం అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర పరిశీలకులు శ్రీ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఆశాలత, ఎదుట రాకాసి తండా ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు వరద కన్నీరే మిగిల్చింది.గొడ్డు గోదా అంతాకొట్టుకుపోయాయి.. మా బతుకులు ఆగమైనయ్.. ఆదుకోవాలి అంటూ వరద బాధితులు కేంద్ర బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. 'పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి.. ఆదకోకుంటే ఆగమైతం..'అని తిరుమలాయపాలెం మండలం అజ్మీరాతండా గ్రామపంచాయతీ పరిధిలోని రాఖాసితండా ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందం, ఈ పర్యటనలో భాగంగా వారు గ్రామానికి ప్రారంభంలోని బ్రిడ్జి, విద్యుత్ మరమ్మతులు, త్రాగునీరు సరఫరా పనులు పరిశీలించారు తదుపరి గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య పనులు, దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు శ్రీ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఆశాలత, మిషన్ భగీరథ ఇంట్రా మరియు గ్రిడ్ ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మండల పంచాయతీ అధికారి పి.సూర్యనారాయణ, విద్యుత్ శాఖ ఏ.ఈ. ఆర్ భాస్కర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి వేణు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారితతోనే సమాజాభివృద్ధి.. ఐద్వా

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి డిసెంబర్3)మండల కేంద్రంలోని సమావేశంలో మహిళ సాధికారితతోనే సమాజా అభివృద్ధి సాధ్యమవుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు.మంగళవారం సింగరేణిలో జరిగిన ఐద్వా సమావేశం సూరబాక ధనమ్మ ఆధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో మెరుగు రమణ మాట్లాడుతూ..నేటికి సమాజంలో మహిళ పట్ల వివక్షత కొనసాగుతుందన్నారు. పురుషాధిక్యతతో మహిళను బానిసగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళకు భద్రత కరువై ఆ భద్రత భావంతో ఉంటున్నారన్నారు.మహిళా ఐక్యతతోనే అన్ని రంగాలలో సమాన అవకాశాలు సాధించగల్గుతామన్నారు. స్త్రీ పురుష వివక్షత లేని సమాజం లక్ష్యంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు.నిరంతర మహిళా హక్కులపై చ్కైతన్యం చేస్తూ బాధిత మహిళల పక్షాన నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి,నాయకురాళ్లు మేకల స్వరూపరాణి,బచ్చల బుజ్జమ్మ,పాయం వరలక్ష్మి, సోమందుల నాగమణి, జ్యోతి, కళమ్మ,రాణి,రాధ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

**- మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి శంకర్రావు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం జిల్లా మధిర టిఎస్ ఆర్టిసి పరిధిలో మధిర పట్టణంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మానసిక దివ్యాంగులకు మధిర డిపో మేనేజర్ డి. శంకర్రావు చేతులమీదుగా దివ్యాంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు.అనంతరం డిపో మేనేజర్ శంకర్రావు మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాసులను వినియోగించు కోవాలని, ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని,ఆర్టీసీ బస్సులో ప్రయాణి ంచడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వర్లు , ఏ డి సి రామచంద్రా రావు , విలేజ్ బస్ ఆఫీసర్ నాగుల్ మీరా, G. వంశీకృష్ణ, పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు తోపుడుబండి చేయూత

**-పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లు పంపిణీ**

**-అందించిన తోపుడు బండి ఫౌండేషన్ నిర్వాహకులు**

**కల్లూరు డిసెంబర్ 3(సూర్య న్యూస్):**






ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల అభ్యున్నతికి తోపుడుబండి చేయిత నిరంతరం ఉంటుందని తెలుపుతూ మండలంలో ఉన్న తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల్లో 2024 - 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతు న్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు 251 ఆల్ ఇన్ వన్ గైడ్ లు, సానిటరీ న్యాప్కిన్స్ తోపుడు బండి నిర్వాహకులు ఉష సాదిక్ ఆలీ అందించడం జరిగింది. ప్రతి పాఠశాలకు ఇంగ్లీష్, తెలుగు మీడియం వారికి విడివిడిగా ఇచ్చినట్లు తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాదు వారి సౌజన్యంతో 251 గైడులను అందించడం జరిగినది.కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 32 మంది ఇంగ్లీష్ మీడియం, 30 మంది తెలుగు మీడియం.కల్లూరు జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాలలో 21 మంది ఇంగ్లీష్ మీడియం, 15 మంది తెలుగు మీడియం. బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 మంది తెలుగు మీడియం. పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 16 మంది ఇంగ్లీష్ మీడియం.వెన్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 మంది ఇంగ్లీష్ మీడియం. చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం 22, తెలుగు మీడియం 9. చిన్న కోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 45 మంది ఇంగ్లీష్ మీడియం. చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 14 మంది ఇంగ్లీష్ మీడియం ,11 మంది తెలుగు మీడియం. యర్ర బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 12 మంది తెలుగు మీడియం. విద్యార్థులకు గైడ్ లు అందించినందుకు స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు హైదరాబాదు వారి ఉయ్యూరు శ్రీ వై ఎల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో తోపుడు బండి ఫౌండేషన్ సామాజిక సేవ కార్యకర్త దయాల కిషోర్, అన్నపూర్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు వీర రాఘవయ్య ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం





రూ 20 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి

నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్, ప్రజాపాలన విజయోత్సవ నియోజకవర్గ ఇన్చార్జి అమిత్ రెడ్డి, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తాళ్ల గోమ్మూరు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, దేశానికి అన్నం పెట్టే రైతన్న సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో రూ 20వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా సంక్రాంతి లోపు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500 గ్యాస్, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి , ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ 2500 ఆర్థిక సాయం అమలకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో డైరీ ద్వారా ప్రతి సెంటర్లకు పాలు అదేవిధంగా చూస్తున్నమని, అంగన్వాడి కేంద్రానికి పాలు అందిస్తున్నామని తెలిపారు. విజయ డైరీ ద్వారా పాడి పరిశ్రమలను అభివృద్ధిపరిచి రైతులు పూర్తిగా మేలు జరిగే విధంగా చేస్తామని పేర్కొన్నారు .గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, పేదల కోసం, ప్రజల కోసం పనిచేసే ప్రజా వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిన పాపం, గత పాలకులదని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న మొక్కవోని దీక్షతో ధైర్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయటం దేశ చరిత్రలోనే సరికొత్త అధ్యయమన్నారు. ప్రజా పాలనలో చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త సోషల్ మీడియా వేదికగా గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, ప్రతిపక్ష పార్టీ చేసే అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు.గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలు, దందాలకు పేదలపై భారం పడిందన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలలో ఉచిత ఎరువులు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఎందుకు అమలు చేయలేక పోయిందో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు.ధరణి పేరుతో రాష్ట్రంలో ఉన్న భూములన్నీ బీఆర్ఎస్ నాయకులకు అన్యాక్రాంతమయ్యాయన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని పేర్కొన్నారు.లగచర్ల ఘటనలో బీ ఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని చూసి, బొక్క బోర్లా పడ్డారన్నారు. ఈ రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలు ఎన్ని ఉన్నా సంక్షేమ పథకాల అమలకు వెనుకాడబోమని, బీ ఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో కొచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సోషల్ మీడియా వేదికగా అవాకులు చవాకులు పేలే వారిని ఉపేక్షించొద్దని, మనది చేతల ప్రభుత్వమే అని సమాధానం చెప్పాలన్నారు. మరో ఏడాదిలో అద్భుతమైన అభివృద్ధితో దేశం గుర్తించేలా రాష్ట్ర పాలన ఉండబోతుంది పేర్కొన్నారు. వర్గ విభేదాలు లేకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకతాటిపై ప్రతి గ్రామంలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్ జిల్లా లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా కన్వీనర్ భజన్ సతీష్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి టిపిసిసి సభ్యులు చక్రవర్తి మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి , ఐఎన్టియుసి నాయకులు పిచ్చిరెడ్డి ,పూలపల్లి సుధాకర్ రెడ్డి ,భజన ప్రసాద్, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, టల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, కనితి కృష్ణ ,ల్లా వెంకటనారాయణ, మోహన్ రెడ్డి ఇంగువ రమేష్ ,పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సుగుణ నాయకులు,మాజీ సర్పంచులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ





పారిశుద్ధ్య కార్మికులకు పిపికిట్ల పంపిణీ,హెల్త్ చెకప్

ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో తెలంగాణ వంటకాల ప్రదర్శన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. అందులో భాగంగా మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ జగదాంబ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటు చేయగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జెండా ఊపి విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నందు పి పి ఈ కిట్లు, హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కార్మికులకు అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలాగా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొకటిగా నెరవేస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మన పట్టణాన్ని మనమందరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ మేనేజర్ అంకు షావలి డీ ఈ మురళి, విజయోత్సవాల ఇంచార్జ్ స్వరూప, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజం, గిన్నారపు రజిత, అంకె పాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి , బంకు శీను, బోళ్ల సూర్యం, గోచికొండ శ్రీదేవి, మహిళా అధ్యక్షులు స్వరూప, ఏ ఓ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు అసౌకర్యం కలిగిస్తే సహించం

పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్‌ని నియమించాలి, సీసీ కెమెరాలు పెట్టాలి

డిహెచ్‌పిఎస్ సహాయ కార్యదర్శి కరిష రత్నకుమారి



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** వసతి గృహాలలో విద్యార్థినిలకు అసౌకర్యం కలిగిస్తే సహించమని సిపిఐ అనుబంధ సంఘం దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) సహాయ కార్యదర్శి కరిష రత్నకుమారి హెచ్చరించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఎస్సీ బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని దళిత హక్కుల పోరాట సమితి బృందం సందర్శించింది. రెండు రోజుల క్రితం దినపత్రికల్లో విద్యార్థినులపై దాడి వార్తలపై వారు స్పందించారు. భవిష్యత్తులో విద్యార్థినులపై ఇలాంటి సంఘటన పునరావృతమైతే సహించబోమని, పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఎస్సీ పేద విద్యార్థినులకి ప్రభుత్వం ద్వారా అందించవలసిన సానిటరీ నాప్కిన్స్, బెడ్‌షీట్లు, స్నాక్స్ అందించడం లేదని తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం బాలికల ఎస్సీ పోస్ట్మెట్రిక్ వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని, ఇప్పుడున్న వార్డెన్ పని ఒత్తిడి వలన, అటు ఏ.ఎస్.సి.డబ్ల్యూ.ఓగా, రెండు హాస్టల్లో వార్డెన్‌గా పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారని, దీని కారణంగా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ పై దృష్టి పెట్టడం లేదని, వెంటనే షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి స్పందించి మరొక వార్డెన్ ని నియమించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లనే హాస్టల్ నిత్యం వార్తల్లో నిలుస్తూ వివాదాలకు కేంద్ర బిందువుగా ఉందన్నారు. దళిత హక్కుల పోరాట మహిళ బృందం హాస్టల్‌ని పరిశీలించి విద్యార్థినులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పిఎస్ (సిపిఐ అనుబంధ సంగం) జిల్లా నాయకురాళ్లు మేదిని లక్ష్మి, సభ్యురాలు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్కాన్ 2024లో ఇల్లందుకు అవార్డుల పంట






**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం లోని వాసవి గార్డెన్స్ లో ఎంతో వైభవోపేతంగా జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ డిస్కాన్ లో ఇల్లందు వాసవి క్లబ్ కు అనేక అవార్డులు లభించాయి. డిస్ట్రిక్ట్ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లందు వాసవి క్లబ్ కు బెస్ట్ సూపర్ క్లబ్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ఫోటో ఆల్బమ్ కేటగిరీలలో ప్రత్యేక అవార్డులు లభించాయి. ఇల్లందు వాసవి క్లబ్ వారు 2024 సంవత్సరంలో చేసిన వివిధ రకాలైన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డులను ఆనాటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుప్రసిద్ధ మోటివేటర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ గంపా నాగేశ్వరరావు, అబ్జర్వర్ గా హాజరైన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ నామా సతీష్ కుమార్ మిగిలిన అతిథుల చేతుల మీదుగా వాసవి క్లబ్ ఇల్లందు సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు నుండి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న చిదిరాల లింగయ్య, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వ్యామసాని జనార్దన్ రావు, రీజియన్ సెక్రటరీ తాటిపల్లి సుబ్బారావు,రాచర్ల వెంకటేశ్వర్లు, జొన్నల ఉపేంద్రనాథ్, చ%శీ%ద్రుపట్ల వెంకట రోశయ్య, రామిడి శంకర్, నాగమళ్ళ జయశంకర్, గందే సురేష్, భోనగిరి రమేష్, జంగాల హరీష్, వొబిలిశెట్టి వెంకటేశ్వరు, వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారులు పుల్లూరు సతీష్ కుమార్, ఎలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్ తదితరులు పాల్గొని అతిథుల చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు. ఇల్లందు వాసవి క్లబ్ కు అవార్డులు రావడం పట్ల వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ ,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో గుంపెన సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సూచనల మేరకు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాఖ అధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రవి, సొసైటీ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని బాబు క్యాంపు ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల భవిత సెంటర్ సెంటర్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ హాజరైయ్యారు. దీనిలో భాగంగా మండలం లో ఉన్న 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు గల మొత్తం 21 రకములైన దివ్యాంగులకు ఆటల, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొన్నా దివ్యాంగులకు బహుమతులు అందజేసారు. చెవిటి, మూగ అబ్బాయికి హియరింగ్ మిషన్ అలాగే మానసిక దివ్యాంగునికీ ఎమ్మెస్ ఆడ్ కిట్ అందజేసారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారిదివ్యాంగులకు ప్రభుత్వం కలిపిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి పిల్లలకు ఆరోగ్యకరమైన సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి. చుంచుపల్లి మండలం ఐఈఆర్‌పిలు పి. సిద్ధయ్య, ఆర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని వ్రరన్కరించుకొని మండలంలో ఉన్న 5 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు గల మొత్తం 21 రకములైన దివ్యాంగులకు మండలంలోని బాబుక్యాంపు ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల భవిత సెంటర్‌లో ఆటలపోటిలు, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి భోజనాలు కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆటల్లో పాల్గొన్నా దివ్యాంగులకు బహుమతులు అందచేశారు. చెవిటి, మూగ అబ్బాయికి హియరింగ్ మిషన్ అలాగే మానసిక దివ్యాంగునికీ ఎమ్మెస్ ఆడ్ కిట్ అందించారు. ఈ కార్యక్రమానికి చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ ముఖ్యఅతిథిగా దివ్యాంగులకు ప్రభుత్వం కలిపిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభుత్వ ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి పిల్లలకు ఆరోగ్యకరమైన సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, చుంచుపల్లి మండలం ఐఇఆర్‌పిలు పి.సిద్ధయ్య, ఆర్.సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంకై పోరాటాలకు సిద్ధం కావాలి

### పిఎస్‌సిడబ్ల్యూయు-టియుసిఐ రీజియన్ అధ్యక్షులు సతీష్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంకై పోరాటాలకు సిద్ధం కావాలని పిఎస్‌సిడబ్ల్యూయు–టియుసిఐ రీజియన్ అధ్యక్షులు పెద్దబోయిన సతీష్ పిలుపునిచ్చారు. మంగళవారం రైటర్ బస్తీలో జరిగిన సమావేశంలో సతీష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు ధరలు పెంచుతూ పోతుంది గాని కార్మికుల వేతనాలు మాత్రం పెంచకుండా ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం గాని ప్రభుత్వాలు గానీ వేతనాలు పెంచుటకు చొరవచూపటం లేదన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సింగరేణిలో సుమారు 30 వేల మంది కార్మికులు గత దశాబ్దం నుండి వివిధ రూపాల్లో పనులు నిర్వహిస్తున్నారని కానీ కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ కార్మికుల వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకుంటుందని పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కార్మికుల పట్ల వివక్షత చూపుతూ లాభాల్లో నడుస్తున్నప్పటికీ కార్మికుల వేతనాలు పెంచడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని. మరోపక్క కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు కూడా ఈ సింగరేణి కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని ఇప్పటికైనా కార్మికుల పట్ల మండే వైఖరి విడనాడి తక్షణమే కార్మికులకు వేతనాలు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సింగరేణిలో ఇంకా సీఎం పిఎఫ్ హాస్పిటల్స్ సౌకర్యాలు. ఈఎస్ఐ సౌకర్యాల మల్కాన్ డిపార్ట్మెంట్ ఉన్నాయని వారికి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతినెల 7 వ తేదీన వేతనాలు ఇవ్వాల్సి ఉన్న సంబంధిత కాంట్రాక్టర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనిపై యాజమాన్యం సర్కులర్ ఇష్యూ చేయాలని ప్రతినెల 7 నుండి 10వ తేదీ లోపు వేతనాలు ఈయన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు మస్టర్ స్లిప్పులు అక్కడక్కడ ఇవ్వటం లేదని అవి కూడా ప్రతి నెల తప్పనిసరి ఇవ్వాలని కోరారు. కార్మికులు దశల వారి ఆందోళనలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి వై.గోపాలరావు, అపార్ట్మెంట్ల నాయకులు కార్మికులు కృష్ణ, కరుణ, నరసింహ, సంధ్య, సుల్తాన్, బి.జోహార్ లాల్, పద్మ, రామకృష్ణ, మంగ, శిరీష, రాజేశ్వరి, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని మంగళవారం ఉదయం 11గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్‌లో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్న శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్, మెంటల్లీ హాండిక్యాపిడ్ స్కూల్ నుండి, గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేంరాజు హాజరై మాట్లాడారు. సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి.శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి క్రిసోలైట్, గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి, ఉపాధ్యాయులు, 50 మంది దివ్యాంగులు, సేవా కో–ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రెటరీ అనిత, సేవా సభ్యులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

### 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి

### ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ఏరియా జీఎంను ఆదేశించిన సీఎండీ ఎన్.బలరామ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు. మంగళవారం అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాల న్నారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం (మార్కెటింగ్) డి.రవిప్రసాద్, కార్పోరేట్, ఏరియా జీఎంలు పాల్గొన్నారు.

# ఫోర్జరీ సంతకాలతో కార్మికులను మోసం చేసిన ఐఎన్టియుసి

### అక్రమ సభ్యత్వం రికవరీని నిలిపివేయండి

### అధికారి సంతకం, సింగరేణి ముద్ర లేని ఆథరైజేషన్ లేఖలను ఎలా అనుమతించారు..?

### వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** ఫోర్జరీ సంతకాలతో సభ్యత్వ అంగీకార పత్రాలు సమర్పించి ఐఎన్టియుసి సంఘం ఆర్ధికదోపిడిని ప్రారంభించిందని, దీనిపై సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే రికవరీకి నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ కార్యదర్శి వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ కార్యాలయం "శేషగిరిభవన్"లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మికుడి అనుమతితో ఆథరైజేషన్ లెటర్ ద్వారా ప్రతినెలా వేతనంనుంచి రికవరీ చేసి సంఘాల ఖాతాలో జమచేయాల్సి ఉంటుందని, ఇందుకు విరుద్ధంగా ఐఎన్టియుసి సంఘం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. ముద్రించిన ఆథరైజెషన్ లేటర్లలు యాజమాన్యానికి సమర్పిస్తే సింగరేణి యాజమాన్యం ముద్ర, పర్సనల్ జనరల్ మేనేజర్ సంతకంచేసిన అనంతరం యూనియన్లకు అందించిన తర్వాత కార్మికనుంచి సంతకం తీసుకొని యాజమాన్యానికి సమర్పించాల్సి ఉంటుందని, ఆ లేఖల ద్వారా నెలకు ఆ కార్మికుల నుంచి రూ.50 చొప్పున రికవరీ చేసి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుందన్నారు. దీనికి భిన్నంగా అధికారుల సంతకం, సింగరేణి యాజమాన్యం ముద్ర లేకుండానే ముందస్తుగా కార్మికుల సంతకాలతో సమర్పిస్తే రెండు నెలలకు సంబంధించి సభ్యత్వం రికవరీ చేశారని ఇది సరైంది కాదన్నారు. ఫోర్జరీ సంతకాలు, అధికారి సంతకం, సింగరేణి స్టాంపు లేకుండా రికవరీ చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, దీనిపై విచారణ జరిపి నష్టపోయిన కార్మికులకు న్యాయం చేయాలనీ, రికవరీ చేసిన సొమ్మును తిరిగి కార్మికుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, కొత్తగూడెం, కార్పొరేట్ బ్రాంచిల కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, నాయకులూ కె రాములు, సందెబోయిన శ్రీనివాస్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణులకు ప్రభుత్త రుణాలు మంజూరు చేయాలి



### జిల్లా గౌరవ అధ్యఓఉలు కొమరవెల్లి రవీందర్

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** నాయిబ్రాహ్మణులకు ప్రభుత్వ రుణాలు మంజూరు చేయాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కెటిపిఎస్ బిసి అసోసియేషన్ హాల్‌లో పాల్వంచ పట్టణ నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్‌బాడి సమావేశంలో రవీందర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. నాయిబ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిత్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిల్లో కార్పోరేట్ సంస్థలు పెద్దపెద్ద సెలూన్‌లు పెట్టి వీరికి ఉపాధి లేకుండా చేస్తున్నారని, క్షౌరవృత్తి చేసుకునే నాయిబ్రాహ్మణులకు పెద్దషాపులు పెట్టుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. 50 యేళ్ళు నిండిన నాయిబ్రాహ్మణులకు పెన్షన్‌లు మంజూరు చేయాలని, ప్రభుత్వ స్థలంలో బస్టాండ్ కాంప్లెక్స్‌లో సెలూన్‌లు పెట్టుకునేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయాలని, మంగళి, మంగలోడు అనే కించపరిచే వారిపై అట్రాసిటి చట్టం చేసేవిధంగా ప్రభుత్వం జీవో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ



నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని జిల్లా గౌరవ అధ్యఓఉలు రవీందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఉప్పర్ల పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఎస్.బాలకృష్ణ, పి.హరికృష్ణ, ఎన్.శ్రీనివాస్, ఎ.ప్రసాద్, జనరల్ సెక్రటరీగా కె.రమేష్, కోశాదికారి సిహెచ్.మోహన్, సహాయ కార్యదర్శిలుగా ఎస్.రాజు, సిహెచ్.మణితేజ, ఎస్.శ్రీనివాస్, కె.భాస్కర్, ఎస్.శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిలుగా యు.సాయికిరణ్, ఆర్.అశోక్, జి.నాగేంద్రబాబు, యు.రాంప్రసాద్, ఆర్గనైజర్స్‌గా జి.వెంకన్న, ఈ.గోపికృష్ణ, సిహెచ్.సాయియశ్వంత్, పి.వెంకటకృష్ణలను నియమించారు.

# వివాదంలో ఐఎన్టీయూసీ కార్యాలయం

### మాదే అంటున్న చొప్పరి రాజమల్లు కుటుంబీకులు

### కార్మికుల చందాలతో కార్యాలయాన్ని కొనుగోలు చేశాం

### ఐఎన్‌టియుసి, కాంగ్రెస్ నాయకులు

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక ఐఎన్టియుసి కార్యాలయం వివాదాస్పదంగా మారింది. కార్యాలయాన్ని ఏనాడో నా భర్త చొప్పరి రాజమల్లు కొనుగోలు చేశారని, అది మాపేరు పైనే ఉన్నదని దివంగత ఐఎన్టీయూసీ నేత చొప్పరి రాజమల్లు



భార్య, కుమార్తెలు అంటుదగా, కాదు 1997లో ఇల్లందు ఏరియా కార్మికుల, వ్యాపారుల చందాలతో కొనుగోలు చేశామని అనాటి కార్మిక నాయకులు వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రాజమల్లు భార్య, కుమార్తెలు ఐఎన్‌టియుసి కార్యాలయం వద్దకు వచ్చి ఐఎన్టియుసి పేర్లను తుడిపించారు. అనంతరం వారు కార్యాలయానికి పెయింట్లు వేస్తుండగా ఐఎన్టీయూసీ కాంగ్రెస్ కార్యకర్తలు కొందరు అడ్డగించడంతో రసాభాసగా మారింది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో అక్కడికి వచ్చి ఏదైనా ఉంటే అందరి సమక్షంలో మాట్లాడుకోవాలని సర్ది చెప్పి రాజమల్లు కుటుంబ సభ్యులను ఇంటికి పంపించారు. అయితే ఆనాటి కార్మికుల కథనం ప్రకారం 1997లో కాంగ్రెస్ పార్టీకి యూనియన్‌కు కార్యాలయం లేకపోవడంతో పట్టణ వ్యాపారస్తులు, కార్మికులు కలిసి పోగుచేసిన చందాలతో కార్యాలయాన్ని కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. 2021 లో చొప్పరి రాజమల్లు ఐఎన్టియుసికి కార్యాలయాన్ని రాసి ఇచ్చారని, 2011లో రాజమల్లు మృతిచెందగా ఆయన భార్య 2012లో ఎవరిని సంప్రదించకుండా తన పేర రిజిస్టర్ చేసుకుని మున్సిపల్ రికార్డులలో నమోదు చేస్తుందని అంటున్నారు. గత 40 ఏళ్ల నుండి ఇందులో కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టియుసి కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఎవరు అడ్డు వచ్చినా కార్యాలయాన్ని వదులుకోమని కార్యకర్తలు, నాయకులు చెబుతున్నారు. ఈ విషయంపై శుక్రవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించి సీనియర్ల సూచనలను, సలహాలను తీసుకోబోతున్నట్లు ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు ప్రకటించారు.

# నామినేటెడ్ పదవుల్లో గిరిజన సామాజిక వర్గానికి చోటు కల్పించాలి

### సేవాలాల్ సేల జిల్లా అధ్యఓఉలు భద్రునాయక్




**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాల్వంచ గిరిజన–లంబాడి సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భద్రునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నామినేటెడ్ పదవుల్లో గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు చోటు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సేవాలాల్‌సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు అంగోతు నగేష్‌నాయక్, జిల్లా నాయకులు బానోత్ ప్రతాప్‌నాయక్, నునావత్ రాజా, బానోత్ వీరేందర్‌నాయక్, పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్.కే ఉమర్, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ, మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిచిందని అలాంటి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. బోనస్ పేరుతో రైతులను నాణ్యత ప్రమాణాల పేరు చెప్పి ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. రైతులకు రైతుబంధు పడక భార్యల పుస్తెలు తాకట్టుపెట్టి రైతులు వ్యవసాయం చేస్తున్నారని, అలాంటి రైతులకు నిబంధనల పేరుతో ఇబ్బందులు గురి చేయొద్దన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, చంద్రుగొండ మండల కేంద్రంలో వెంటనే సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సబ్ డివిజన్ కార్యదర్శి వరికూటి వెంకట్రావు, ఆదినారాయణ, కుంజా కృష్ణ, రాజేష్, జరీనా, రమేష్, భీముడు, బాలు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# రుద్రంపూర్, గౌతంపూర్‌లలో సివిల్ సమస్యలను పరిష్కరించాలి

### సివిల్ ఏజిఎం శ్రీరామకృష్ణకు వినతిపత్రం అందించిన రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంపూర్, రుద్రంపూర్ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించాలని ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ కోరారు. మంగళవారం రుద్రంపూర్‌లోని సివిల్ కార్యాలయంలో ఏజిఎం శ్రీరామకృష్ణకు వినతిపత్రం అందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా పంప్, వాల్ ఆపరేటర్‌లు యాక్టింగ్ చేస్తున్నారని వారి క్యాటగిరి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆపరేటర్లకు రెయిన్, వార్మ్ కోట్స్ ఇప్పించాలన్నారు. 5–ఇంక్లైన్ ఏరియాలో గల 5ఎ పంపు వద్ద మరుగుదొడ్లు నిర్మించాలని, సదరు పంప్ వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేయాలన్నారు. గౌతంపూర్ వాటర్‌ట్యాంక్ వద్ద ప్రహరీని నిర్మించడంతో పాటు గేటు కూడా ఏర్పాటు చేయాలని, ఆపరేటర్లకు గెస్ట్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రుద్రంపూర్ ఫిల్టర్‌బెడ్ వద్ద ప్రత్యేకంగా ఒక గేటును ఏర్పాటు చేయించాలన్నారు. స్విమ్మింగ్‌పూల్ కోచ్‌కు ప్రత్యేకంగా రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఫోరింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి, సివిల్ ఉద్యోగులు కరుణాకర్, భానుకమల్, లెనిన్‌బాబు, దశరథ్, రాజేందర్, మల్లిఖార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిఎం కృష్ణయ్యను కలిసిన ఐఎన్టియుసి నాయకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా నూతన జనరల్ మేనేజర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను ఐఎన్టియుసి నాయకులు గూడా బాబురావు, ఎస్.కె ఇమామ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిఎం గతంలో ఇల్లందు ఏరియాలో ఇంజనీర్ గా పని చేసిన రోజులను గుర్తు చేస్తూ కాసేపు వారితో మాట్లాడారు. ఇల్లందు ఏరియాలో నూతన గనులను స్థాపించి పున:వైభవాన్ని తేవాలని ఈ సందర్భంగా వారు కోరారు.
ఫోటోరైటప్ 03 కెజిపి 51

## బిఆర్ఎస్ నాయకులతో ప్రజా విజయోత్సవాలు

### ఖండించిన మడకం శ్రీను



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలం ముత్యాలంపాడు గ్రామంలో తుమ్మల అనుచరులు అడపా నాగేశ్వరావు, కారం సుధీర్ కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు ముత్యాలంపాడు లో వృద్ధులకు దుప్పట్ల పంపిణి కార్యక్రమాని బిఆర్ఎస్ నాయకులతో కలిసి జరుపుకోవడాని ముత్యాలంపాడు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఉన్నారని తెలియదా లేక కావాలనే బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఈ కార్యక్రమం చేశారా అని మండి పడ్డారు. స్థానిక ఎన్నికలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి పని చేస్తారనే అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు మడకం రవి, మడకం నరసింహారావు, పొడియం వెంకటకృష్ణ, కుంజ రాజేష్, కుంజ సురేష్,మడకం వెంకటేష్, మడివి హరినాధ్, పొడియం రాజు, కణితి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భముగా ఇల్లందు ఏరియా బ్లాక్ డైమోండ్ స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జియం విసం కృష్ణయ్య పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ ప్రోత్సాహాన్ని అందించాలని అలాగే అవయవాలు లేక పోయిన ఆలోచనలో ఎవరికి తీసిపోమని నిరూపించారన్నారు. ఈ సంవత్సరం 'అంగవైకల్యాన్ని అధిగమించి అందరితో సాగిపో' అనే నినాదంతో సాగిపోవలని అన్నారు. సింగరేణి కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దివ్యాంగులకు పోటీలను నిర్వహించి వారిలో మానశిక దైర్యాన్ని కలుగచేస్తున్నదన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.యం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు,సింగరేణి పాటశాల ఉపాధ్యాయులు ఎన్. పి ఆర్. డి ప్రెసిడెంట్ ప్రవీణ్. సెక్రటరీ సిహెచ్ రాజేందర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి

### మండల అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశం





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పడమట నర్సాపురం గిరిజన ఆశ్రమ బాలికల హాస్టల్ ను రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న సమయంలో బాలికలు భోజన సమయానికి వెళ్లి విద్యార్థుల కొరకు వండిన అన్నం,కూరలను పరిశీలించారు. హాస్టల్ కు బియ్యం ఎక్కడి నుండి సరఫరా జరుగుతుందని,సరుకులు కూరగాయలు ఎక్కడ కొనుగోలు చేస్తున్నారని వాకబు చేశారు.సంక్షేమ హాస్టల్ లు ,పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయాల్లో మండల అధికారులు పర్యవేక్షిస్తున్నారా అని ప్రశ్నించారు.ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయాల్లో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. వసతి గృహాల్లో పిల్లలకు వంట చేసే ప్రదేశాల్లో పరిశుభ్రంగా ఉండాలని,నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టల్లో పాఠశాలల్లో విద్యార్థులకు భోజన సదుపాయంలో అవకతవకలకు పాల్పడినా,అలసత్వం వహించిన సహించేది లేదని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం

### శరవేగంగా టిడిపి సభ్యత్వాలు....

### సభ్యత్వ నమోదులో పినపాక మొదటి స్థానం....

### టిడిపి మహబూబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండపల్లి రామచంద్రరావు.



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో టిడిపికి పూర్వం వైభవం రావటం ఖాయమని టిడిపి మహబూబాద్ పార్లమెంట్ ఇన్చార్జి కొండపల్లి రామచంద్రరావు విశ్వాసం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సారపాక గ్రామంలో మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి ఎలా వచ్చిందో అదే విధంగా భవిష్యత్తులో తెలంగాణలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపికి మంచి ఆదరణ ఉందని ఇప్పటికే సుమారు 65 వేల సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందన్నారు. అందులో పార్లమెంటు సెగ్మెంట్లలో మహబూబాద్ మూడో స్థానంలో ఉండగా అసెంబ్లీ సెగ్మెంట్లలో పినపాక నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందన్నారు. పినపాక నియోజకవర్గం లో మొదటి స్థానం రావటంలో కీలకపాత్ర పోషించినటువంటి రాష్ట్ర టిఎన్టియుసి నాయకులు పోటు రంగారావును ఘనంగా శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో ఆంధ్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కూడా టిడిపి మరింత ఉత్సాహంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఇంచార్జి వట్టం నారాయణ, టిఎన్టిసి చైర్మన్ గల్లా నాగభూషణం, నాగిరెడ్డి పార్లమెంటు అధికారం ప్రతినిధి ప్రేమ్చంద్ వ్యాస్, పార్లమెంటు అడక్ కమిటీ మెంబర్ చలపతిరావు, నాయకులు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయాలి



### వ్యవసాయ మార్కెట్కు కృషి చెయ్యాలి

### సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం

**జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జూలూరుపాడు మండల పర్యటన సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై మెమోరాండం ఇచ్చారు. మండలంలో అనేక సంవత్సరాలుగా మూడు తరాలు గిరిజనేతరులు భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారి భూములకు పట్టాలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి గిరిజనేతరుల హక్కుగా ఉన్న అనుభవదారుడు కాలాన్ని తొలగించి, పట్టాదారుల కాలాన్ని ప్రవేశ పెట్టి రైతులను ఇబ్బందులకు గురుచేసిందని తెలిపారు. గత ప్రభుత్వం అందించిన ఏడు విడతలుగా అందిస్తున్న రైతుబంధు సంబందించిన డబ్బులు రైతులకు అందకపోగా, అనేక భూ సమస్యలతొ ఇబ్బందులు పడుతున్నారని, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను రద్దుచేసి ఏడాది కావస్తున్నా రైతుల సమస్యలు తొలగిపోలేదని, రెవెన్యూ శాఖ మంత్రిగా తక్షణమే స్పందించి గిరిజనేతరుల భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల బంగారానికి కేంద్రమైన జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా రైతులు పండించిన పంటను విక్రయించేందుకు అణువుగా ఉంటుందన్నారు. రైతులకు, మార్కెట్ హమాలీలకు త్రాగునీటి సౌకర్యం, భోజనం సమయంలో నీడ ఉంటుందని మంత్రి పొంగులేటి కి వివరించారు. రైతులకు రైతు రుణమాఫీ ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి, గడిదేశి కనక రత్నం, శాఖ కార్యదర్శి బోడ అభిమిత్ర, వలమల దానయ్య, ఇస్లావత్ బద్రు, పెరుమాల్ల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రీయాజ్ అరెస్ట్ అక్రమం

### కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసినందుకేనా

### హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ నాయకులు రమేష్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) –** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే, యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, జెబిసిసిఐ సభ్యులు రీయాజహ అహ్మద్ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు జి.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్యం దేశంలో కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే కార్మిక నాయకుడు రీయాజ్ను అరెస్ట్ చేయడం రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ద్రోహిగా నిలుస్తుందని వ్యాఖ్యనించారు. కార్మికుల కష్టాలను, ప్రజల కష్టాలను అందిపుచ్చుకొని పోరాటం చేసే నాయకులను అరెస్ట్ చేస్తే తప్పకుండా ఆ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్మిక, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే వ్యక్తులే లేని ఈ సమాజంలో ఉన్న ఒక్కరిద్దరిని కూడా నిర్బంధించడం చాలా ప్రమాదకరమైన చర్య అని వ్యాఖ్యనించారు. హెచ్ఎంఎస్ నేత రీయాజ్ను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో కార్మికుల్లో వచ్చే వ్యతిరేకతకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు అండగా ఉండి పోరాటం చేసే నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలపై కచ్చితంగా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రీయాజ్ అహ్మద్ను వెంటనే విడుదల చేసి ఆగ్రహ ఆవేశాలతో ఉన్న కార్మికులను రెచ్చగొట్టకుండా చూడాలని కోరారు.

# దివ్యాంగులకు బస్ పాస్ లు పంపిణి

-స్వర్ణిక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.
-మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం
-డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి స్వర్ణిక దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల ఆశ్రమం నిర్వాహకులు వల్ల పర్ల రవికుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు



పంపిణీ చేయుటకు సహకారం అందించిన మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ శ్యాలువాతో సత్కరించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయుటకు ముందు కూడా ముందుకు రావాలని ఆమె సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నీటిపారుదల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి..

– లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని.. ఇక్కడ ప్రధాన సాగునీటి వనరుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా.. 377 నిబంధన ద్వారా లోక్ సభ జీరో అవర్ లో కేంద్ర సాయం ఆవశ్యకతపై మంగళవారం ప్రస్తావించారు. తెలంగాణలో రెండు ప్రధాన నదులు, కృష్ణా మరియు గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ.. సాగు అవసరాలకు చాలట్లేదని తెలిపారు. దీనికి కారణం.. వ్యవసాయ భూమి నది మట్టానికి 200-300 మీటర్ల ఎత్తులో ఉండడమేనని ఎంపీ పేర్కొన్నారు. ప్రధాన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అవసరమని, తాగునీరు, మరియు నీటిపారుదల సౌకర్యాల కొరత ఈ ప్రాంతంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. 2004-2014 హయాంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో..ఈ సమస్యలను పరిష్కరించడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, మహాత్మా జోతిబా పూలే దుమ్ముగూడెం టెయిల్ పాండ్ స్కీమ్, జవహర్‌లాల్ నెహ్రూ నెట్టంపాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ మరియు ఇతర ప్రాజెక్టులను ప్రారంభించిందని ఎంపీ రఘురాం రెడ్డి వివరించారు.అయితే.. తెలంగాణ ఏర్పడ్డాక..

గత బీఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులను రీ డిజైన్ పేరుతో పూర్తి చేయలేక పోయిందని తెలిపారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం సత్వర నీటిపారుదల ప్రయోజనాల కార్యక్రమా నికి (AIBP) ప్రధాన్ మంతి కృషి సించాయీ యోజన (PMKSY) ద్వారా అవసరమైన అనుమతులు, ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఈ కేంద్ర ఆర్థిక శాఖ, జల శక్తి మంత్రివర్యులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుక

-నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ నాయకులతో మాట్లాడిన
-నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అధికారి తహసిల్దార్ రాంప్రసాద్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించాలని నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అధికారి రూరల్ మండలం తాసిల్దార్ రాంప్రసాద్ సమావేశం ఏర్పాటు చేయటం జరిగిం ది.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బి.వి.రత్నం తో పాటు నాలుగు మండలాల ఫెలోషిప్ నాయకులతో రూరల్ ఎమ్మార్వో మాట్లాడి విషయాన్ని వివరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బివి రత్నం మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రతి క్రైస్తవుడు పాల్గొని సంతోషించాలని అన్నారు.పాపుల కొరకు ఏసుక్రీస్తు జన్మించి మరణించి తిరిగి లేచాడని అన్నారు.ప్రభుత్వ పెద్దలు ప్రతి ఏట ఇలా క్రీస్తు జన్మదిన వేడుకని జరపటం క్రీస్తుని నమ్మిన వారందరికీ ఆనందం అని అన్నారు. ఎమ్మార్వో ఏర్పాటుచేసిన సమావేశంలో నియో జకవర్గ గౌరవ అధ్యక్షుడు పాస్టర్ రమేష్ బాబు,నియోజకవర్గ సెక్రటరీ కొమ్ము సామేలు పిన్ని,ఉపాధ్యక్షుడు వడ్లముడి డేవిడ్ రాజు,నాయకులు రూరల్ మండలం అధ్యక్షుడు జిల్లాపల్లి ఫిలిప్,ఫెలోషిప్ నాయకులు సంతోష్,పాల్ రాజ్,వినోద్ ,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న అఖండ భజన భక్తి గీతాల గానామృతం సుదీర్ఘగానలహరి కార్యక్రమానికి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఆహ్వానం

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించడానికి చేస్తున్న ప్రయత్నం లో భాగంగా శ్రీ అవధూవతేంద్ర మణికంఠ భజన బృందం కార్యక్రమాల నిర్వహణ అధ్యక్షులు ప్రముఖ భక్తి గీతాలు గాయకులు శ్రీనాగసాయి , పేరం నవీన్ డిసెంబర్ 29న ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అఖండ భజన భక్తి గీతాలు మరియు జనవరి 5 జయహో జానపదం అను ఇంటర్నేషనల్ కార్యక్రమాలను ఉదయం నుండి సాయంత్రం వరకు 12 గంటల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . సుదీర్ఘంగా12 గంటల పాటుసాగే ఈ కార్యక్రమంలో తెలుగు , జీనియస్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇలా మూడు ఇంటర్నే షనల్ రికార్ట్స్ సాధించబోతున్నట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోదరావు బిజెపి పార్టీ ఆఫీసు నందు మర్యాదపూర్వ కలిసి ఆహ్వానించడం జరిగింది . తాండ్ర వినోద రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఖ్యాతి ప్రపంచానికి తెలియజేసే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు . గాయకులు నాగసాయి , నవీన్ లను అభినందించారు .

# సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు పిఆర్టియు రఘునాధపాలెం మండల కమిటీ సంఘీభావం

-సమగ్ర ఉద్యోగుల సమస్య పరిష్కారంలో పిఆర్టియు ముందంజ

**సూర్య రఘునాథ పాలెం(మేజర్ న్యూస్):**



తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని గత రెండు రోజులుగా రఘునాథ పాలెం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని మంగళవారం పి ఆర్టియు రఘునాధపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఎంతో కాలంగా విద్యాశాఖలో పనిచేస్తూ విద్యా ప్రమాణాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను అధికారంలోకి వచ్చిన ఒక గంటలో పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఈ ప్రభుత్వం తక్షణం సమస్యలను పరిష్క రించాలని పి ఆర్ టి యు రఘునాధపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవ రావు తుమాటి సైదుబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బాధ్యులు ఎండి జబ్బర్, రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ సతీష్ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను రాష్ట్రంలో పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు మాత్రమేనని మీరందరూ కూడా పిఆర్టియును నమ్మక[illegible]ని ఉండాలని తక్షణం మీ సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు బాధ్యులు తిరుపతిరావు వెంకట కిషోర్ సురేష్ సోమ్లా నాయక్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం ఐ ఎస్ శ్రీ చైతన్య సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది

-బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు



**వైరా టౌన్(సూర్య న్యూస్ ):-**
వైరా నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు జిల్లా నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా నాయకులు పాల్గొన్నారు వినోద రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు గ్యారంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న పేదలకు ఎలాంటి పథకాలు అందలేదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని అన్నారువచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేస్తాం రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి ప్రధాని మోడీ విశ్వకర్మ యోజన పథకం కింద నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకలు ఆసుపత్రికి శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న నేటికీ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు వంద పడకల ఆసుపత్రికి సంబంధించిన డాక్టర్లను సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి సరైన వస్తువులు కల్పించలేదని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అబద్ధాల స్కీము చార్జిషీట్ బ్రోచర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారు నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరి కార్తీక, వైరా మండల ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ, మండల అధ్యక్షులు తిప్పటి మల్లిఖార్జున్, మేకల్ మల్లేష్, రామారావు, నాగేందర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్ధులకు నాణ్యమైన ఆహారం కరువు

### -జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు
### -స్పందించిన కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్
### -విచారణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ డిటి కస్తాల సత్యనారాయణ





**వైరాటౌన్(సూర్య న్యూస్ ):-**

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఉన్నత విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేయగా ఆ లక్ష్యం నెరవేరడం లేదు.మెనూ ప్రకారం వారికి భోజనం వడ్డించట్లేదు.ఈ విషయాన్ని విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు. చెబితే వారిని సిబ్బంది ఇబ్బందులకు గురిపెడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.తల్లిదండ్రులను కూడా ఒక పరిధి దాటి లోపలికి వెళ్ళనివ్వకపోవడంతో సమస్యలు గుర్తించకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది.గురుకులాల్లో రోజు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం డిన్నర్ లో బలవర్ధకమైన ఆహారం అందించాలి. వారంలో నాలుగు రోజులకు గుడ్లు ఒకరోజు చికెన్ అందించాలి కానీ ఈ గురుకులంలో మాత్రం ఇది అమలు కావడం లేదు. మధ్యాహ్నం ఒక కర్రీ సాంబార్ పప్పు మాత్రమే అందిస్తున్నారు అది కూడా ఏమాత్రం నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు అర్ధాకలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉడికి ఉడకని ఆహారం తీసుకోవడం నీరు పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నట్లు సమాచారం. దీంతో విసిగిపోయిన తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.స్పందించిన కలెక్టర్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ కస్థాల సత్యనారాయణను విచారించి నివేదిక ఇవ్వమని ఆదేశించారు.దీంతో పాఠశాలకు వచ్చిన డిటి ఒక నిరుపేద విద్యార్థినికి పాఠశాల యాజమాన్యం టిసి ఇచ్చి పంపిన కారణంగా ఈ రోజు తల్లి దండ్రుల వెంట కూలి పనులకు పోతుందని తెలుసుకున్నారు.విచారణకు విద్యార్థిని తల్లి దండ్రుల తో పాటు పేరెంట్స్ కమిటి సభ్యులు కూడా హాజరయ్యారు.టిసి ఇవ్వటానికి గల కారణాలు ఏంటని ప్రశ్నించారు.అందుకు పాఠశాల ప్రిన్సిపల్ డి సమత, సంబంధిత సెక్షన్ అధికారి సమాధాన మిస్తూ విద్యార్థిని తండ్రి పదే పదే కోరినందున టి సి ఇచ్చినట్లు తెలిపారు. పేరెంట్స్ కమిటి సభ్యులు జోక్యం చేసుకుని విద్యార్థినికి మోషన్ సమస్య రాగా పాఠశాల నుండి ప్రతి రోజూ ఫోన్ చేశారని,నెల రోజుల పాటు తండ్రికి బిడ్డను బయటకు తీసుకెళ్ళి తీసుకురావడమే సరిపోయిందని,రెక్కాడితే డొక్కాడని కుటుంబం బిడ్డను ఇంట్లో ఉంచుకుని పనికి వెళ్లవచ్చని భావించి తీసుకెళ్ళి ఉండవచ్చని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు కనీస వైద్య సదుపాయం కల్పించకుండా ఇలా టి సి ఇచ్చి పంపటం వలన విద్యార్థుల జీవితాలు ఆగం కావడం కాదా అని డిప్యూటి డైరెక్టర్ కు వివరించారు. అంతే గాక విద్యార్థుల మెస్ లో నాణ్యత పై వచ్చిన పిర్యాదు పై డి డి ప్రిన్సిపల్ ను ప్రశ్నించారు.. పాఠశాలలో ప్రతినెలా ఒక టీచర్ ను డిప్యూటి వార్డెన్ గా నియమించి పర్యవేక్షిస్తామని ప్రిన్సిపల్ సమాధానం ఇచ్చారు. గురుకుల పాఠశాలల్లో విద్యా విషయాలు ఎలా ఉన్నా దార్మెటరీ, కిచెన్, లివింగ్ రూమ్ లు అధ్వాన్నంగా ఉన్నాయనే విషయం జగద్విదితం .గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్, విద్యార్థుల ఆత్మహత్యలు, అంటువ్యాధులు నిత్యకృత్యంగా మారిన నేపథ్యం లో జిల్లా కలెక్టర్ వైరా గురుకులం పై వచ్చిన పిర్యాదు పై స్పందించారు. పాఠశాల పేరెంట్స్ కమిటి, విద్యార్థులు, తెలిపిన వివరాల ను నివేదిక రూపం లో కలెక్టర్ కు అందజేస్తానని డిప్యూటి డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## ఊర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఉన్న ఊర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ ను మండల బీసీ సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, నర్సింగుల సతీష్, గంగా నరేష్ లు సోమవారం ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే చెరువు ఉండటం వల్ల వర్షాకాలంలో అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, రహదారి వైపున ప్రమాదాలు జరగకుండా రిటైనింగ్ వాల్ నిర్మించాలని, గ్రామాభివృద్ధిలో భాగంగా చెరువు కట్టపై రహదారి నిర్మించి మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ముజుముల్ ఖాన్ చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ప్రజా పాలన విజయోత్సవాల్లో పాల్గొన్న కౌన్సిలర్ మాదినేని సునీత



**వైరా టౌన్(సూర్య న్యూస్ ):-**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుగుతున్న ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మూడవరోజు ఐదో వార్డు వార్డు పరిధిలోని వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,కమిషనర్ చింతా వేణు ఆధ్వర్యంలో వార్డులోని గాంధీ చౌక్,లైబ్రరీ ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను శుభ్రపరిచి అక్కడ రంగురంగుల ముగ్గులు వేయించి ఆ ప్రాంతాల లో మూత్రవిసర్జనలు చేయకుండా చెత్త వేయకుండా ఆ పరిసర ప్రాంతాల ప్రజల కు తగిన సూచనలు చేసినారు ఈ విజయోత్సవాలలో భాగంగా మన వార్డు మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం

### ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మంత్రి తుమ్మల సూచన మేరకు బ్రిడ్జిని పరిశీలించిన ఖమ్మం పురపాలక సంస్థ మేయర్ నీరజ , ఖమ్మం నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ , సాదు రమేష్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు.ఖమ్మం నగరం సారధి నగర్ మామిళ్ళగూడెం లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది . దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిస్కృతంగా ఉన్న సమస్య రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో పరిష్కారానికి మార్గం సుగమమైంది . పనులు పూర్తి కావడంతో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ , ఖమ్మం నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్ , సాదు రమేష్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు , బోడేపూడి రంజిత్ కుమార్ , నాళం సతీష్ , సింగం అంజయ్య , బొజండ్ల సత్యనారాయణ , Sk రాజి , తుపాకుల మధు , దయాల నాగేశ్వర్ రావు , Ch.శ్రీనాథ్ , రేగు లింగ స్వామి , శివ , Sk జహీర్ , మన్నె ఉపేంద్రరావు , అల్లె సాయి కిరణ్ తదితరులు బ్రిడ్జిని పరిశీలించారు . త్వరలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు బ్రిడ్జిని ప్రారంభించనున్న నేపథ్యంలో తుమ్మల సూచన మేరకు పనులను మేయర్ , కాంగ్రెస్ నాయకులు , కార్పొరేటర్లు పరిశీలించారు . పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు .

## కాంగ్రెస్ 48వ డివిజన్ ఇన్చార్జి తవిడిపోయిన రవీందర్ పరామర్శించిన మేయర్ నీరజ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

మంగళవారం నాడుఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న 48 వ డివిజన్ ఇంచార్జ్ తవిడబోయిన రవీంద్ర నీ పరామర్శించిన ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ ,సాదు రమేష్ రెడ్డి ఏ బ్లాక్ అధ్యక్షులు గంగాధర్ తిలక్ మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా వాళ్లు అన్నారు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న ఇలా జరగడం చాలా బాధాకరమని వారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు